ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 264 | శుక్రవారం 22-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి -మిగతా 2 లో






## విజయ్ తొలి మంత్రివర్గ విస్తరణ



- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చోటు
- మంత్రిగా ప్రమాణం చేస్తూ రాహుల్ గాంధీ ప్రస్తావన
- వివాదమవుతున్న కొత్త మంత్రుల తీరు

చెన్నై: (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం విస్తరించింది. తొలి మంత్రివర్గ విస్తరణలో భాగంగా టీవీకే, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మంత్రి ఒకరు ప్రమాణం చేస్తూ ఆ పార్టీ అగ్రనేతల పేర్లను ప్రస్తావించడం వివాదానికి దారితీసింది. -మిగతా 2 లో

## జూన్ 2 తర్వాత మద్యం ధరల బాదుడు!

- తయారీ వ్యయం పెరగడమే ధరల పెంపునకు ప్రధాన కారణం
- 10 నుంచి 15 శాతం మేర పెంపునకు మొగ్గు చూపుతున్న ప్రభుత్వం
- అధికారిక ప్రకటన వెలువడే అవకాశం


2 లో

## దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు!

### 5 రోజుల్లో ఇన్‌స్టాగ్రామ్‌లో 1.6 కోట్ల మంది ఫాలోవర్లు

- జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఖాతాల్ని దాటేసి ఎంతో ముందుకు
- లీగల్ డిమాండ్ పేరిట సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపివేత
- 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట వెంటనే కొత్త ఖాతా షురూ
- సీజేపీపై హక్కులను కోరుతూ 3 ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు

హైదరాబాద్, (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గత శనివారం ప్రారంభమైన ఈ పార్టీ పేజీలను సోషల్ మీడియాలో ఫాలో అయ్యే నెటిజన్ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం ఈ పార్టీని 1.6 కోట్ల మంది ఫాలో అవుతున్నారు -మిగతా 2 లో







2 లో

## పాక్ నుంచే పహల్గాం దాడి కుట్ర

- ఎన్ఐఏ ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు
- 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారాన్ని కూడా పాక్ నడిపినట్లు వెల్లడి
- పాక్‌లో కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్లు, టెలిగ్రామ్ ఛానళ్లతో కీలక ఆధారాలు


2 లో

## పుల్వామా దాడి సూత్రధారి హతం..

- పీవోకేలో కాల్చిచంపిన గుర్తు తెలియని వ్యక్తులు
- 40 మంది సీఆర్‌పీఫ్ జవాన్ల సజీవ దహనానికి కారణమైన పుల్వామా దాడితో పాటు కశ్మీర్‌లో పలు ఉగ్రవాద కార్యకలాపాల్లో అతడి ప్రమేయం

## కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం..

- పోటెత్తిన భక్తులు
- తొలి పుణ్యస్నానం ఆచరించిన కంచి పీఠాధిపతి, మంత్రులు
- 12 రోజుల పాటు కొనసాగనున్న పుష్కర వేడుకలు
- గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమం ఇది
- భక్తుల కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



హైదరాబాద్ : (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు గురువారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. కంచి మఠం పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుణ్యస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 5:43 గంటలకు ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు పవిత్ర స్నానం -మిగతా 2 లో

## లిక్కర్‌పై.. జెన్‌జీ అనాసక్తి!



### ఆల్కహాల్‌కు దూరం దూరం

- ఆరోగ్యమే ముఖ్యమంటున్న నేటి తరం
- నాలుగేళ్లలో తగ్గిన రూ.70 వేల కోట్ల అమ్మకాలు
- ప్రీమియం బ్రాండ్స్ లిక్కర్ షేర్లు భారీగా పతనం

న్యూఢిల్లీ, (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : ఈతరం జెన్ జీ ఆలోచ నలు, అలవాట్లు పూర్తిగా మారుతున్నాయి. ముఖ్యంగా మద్యం తాగే విషయంలో వారు మును పటిలా ఆసక్తి చూపించడం లేదు. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడం, సరికొత్త లైఫ్‌స్టైల్ ట్రెండ్స్ పాలో అవ్వడం వల్ల ఆల్కహాల్‌కు దూరంగా ఉంటున్నారు. దీని ప్రభావం గ్లోబల్ లిక్కర్ మార్కెట్‌పై తీవ్రంగా పడింది. -మిగతా 2 లో

## ఎబోలా పై కేంద్రం హై అలర్ట్



- భారత్‌కు వచ్చే విదేశీ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ
- ఇండియా, ఆఫ్రికా సదస్సు వాయిదా

న్యూఢిల్లీ (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 : ప్రపంచవ్యాప్తంగా ఎబోలా వైరస్ కలకలం రేపుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలా తీవ్రత ఎక్కువగా ఉన్న ఆఫ్రికా దేశాల నుంచి భారతదేశానికి వచ్చే ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ అడ్వైజరీ జారీ చేసింది. ఈ మేరకు ఆరోగ్య శాఖ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ కీలక ఆరోగ్య -మిగతా 2 లో

# లిక్కర్‌పై.. జెన్‌జీ అనాసక్తి!

మొదటి తరువాయి

కేవలం నాలుగేళ్ల లోనే ప్రపంచంలోని టాప్ మద్యం కంపెనీలు ఏకంగా 830 బిలియన్ డాలర్స్ మార్కెట్ విలువను కోల్పోయాయి.

**కంపెనీల మార్కెట్ వాల్యూ అతలాకుతలం**

బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు 50 ప్రధాన మద్యం కంపెనీల షేర్లు ఘోరంగా పడిపోయాయి. ఇక జూన్ 2021 నాటి పీక్ స్టేజ్‌తో పోలిస్తే ఇప్పుడు ఈ కంపెనీల మార్కెట్ వాల్యూ 46% మేర పతనమైంది. జనాభా మద్యం తాగడం తగ్గించడమే ఇందుకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**బ్రాండెడ్ కంపెనీల షేర్లలో భారీ క్షీణత**

మనం రెగ్యులర్‌గా వినే డియాజియో, పెర్నోడ్ రికార్డ్, జాక్ డానియెల్స్ లాంటి పెద్ద పెద్ద ఇంటర్నేషనల్ బ్రాండ్ల షేర్లు గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి పడిపోయాయి. ఇక ఫ్రెంచ్ చెందిన ఫేమస్ బ్రాండ్ 'రెమి కొయింట్రో' షేర్లు కూడా 2021తో పోలిస్తే 40% పైగా నష్టపోయాయి.

**మారిన కుర్రాళ్ల ట్రెండ్.. సెలబ్రిటీల ప్రభావం**

ఇప్పుడున్న యూత్ ఆల్కహాల్‌ను ఒక క్రేజీ విషయంగా చూడటం లేదు. హాలీవుడ్ స్టార్స్ టామ్ హాలాండ్, కేటీ పేర్రీ లాంటి సెలబ్రిటీలు తాము మద్యానికి దూరంగా ఉంటున్నామని ప్రకటించడం కూడా కుర్రాళ్లపై బాగా ప్రభావం చూపించింది. ఇక 'నో–ఆల్కహాల్' లేదా 'ఆల్కహాల్ ఫ్రీ' లైఫ్‌స్టైల్ వైపు యువత మొగ్గు చూపుతోంది.

**బరువు తగ్గే మందులు, ఇతర కారణాలు**

ఆరోగ్య సంస్థల హెచ్చరికల వల్ల కూడా జనాలు అలవాట్లు మార్చుకుంటున్నారు. దీనికి తోడు బరువు తగ్గే మందులు వాడుతున్న వారు కూడా మద్యానికి దూరంగా ఉంటున్నారు. అలాగే అమెరికా లాంటి దేశాల్లో గంజాయి ప్రత్యామ్నాయంగా మారడం, చైనాలో ప్రభుత్వ ఫంక్షన్లలో మద్యంపై నిషేధం విధించడం కూడా మార్కెట్‌ను దెబ్బతీశాయి.

# ఎబోలా పై కేంద్రం హై అలర్ట్

మొదటి తరువాయి

మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులు, ఇమ్మిగ్రేషన్ తనిఖీలకు ముందే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎబోలా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్ట్ ఆరోగ్య అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఇటీవల కాంగో, ఉగాండాలో వైరస్ వ్యాప్తిపై 'గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ' ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలు చేపట్టింది. అయితే ఇది ప్రపంచవ్యాప్త మహమ్మారి కాదని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ గెబ్రియేసస్ స్పష్టం చేశారు.

అడ్వైజరీలోని సూచనలు

కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన అడ్వైజరీ ప్రకారం, ఎబోలా ప్రభావిత దేశాల నుంచి భారత్‌కు చేరుకునే ప్రయాణికులు జ్వరం, తీవ్ర అలసట, నీరసం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, విరేచనాలు, గొంతు నొప్పి, శరీరంలో అనూహ్య రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటే వెంటనే విమానాశ్రయంలోని ఆరోగ్య విభాగానికి సమాచారం ఇవ్వాలి. ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని వెల్లడించాలని అధికారులు సూచిం చారు. అలాగే ఎబోలా అనుమానితులు లేదా నిర్ధారిత రోగుల రక్తం, శరీర ద్రవాలతో నేరుగా సంబంధం కలిగిన ప్రయాణికులు కూడా వెంటనే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని డీజీహెచ్‌ఎస్ పేర్కొంది. ఇది ఇతర ప్రయాణికుల భద్రత దృష్ట్యా అత్యంత కీలకమని పేర్కొంది. అదేవిధంగా, భారత్‌కు వచ్చిన తర్వాత 21 రోజుల లోపు ఎవరైనా పైన చెప్పిన లక్షణాలతో బాధపడితే వెంటనే వైద్యులను సంప్రందించాలని, తమ ప్రయాణ చరిత్రను అధికారులకు వెల్లడించాలని సూచించింది.

# నిప్పులకొలిమి

మొదటి తరువాయి

పలుచోట్ల పదేండ్ల రికార్డులు దాటేసి

సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేండ్ల మే నెల రికార్డులు బద్దలయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2019 మే 24, 29, 30 తేదీల్లో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూర్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే హనుమకొండలో పదేండ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్టు హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈ ఎండల ధాటికి జనం అల్లాడిపోతున్నారు. రైతులు, కూలీల పరిస్థితి మరింత దయనీ యంగా మారింది. వారికి పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మూగజీవాల పరిస్థితి చెప్పనవసరం లేదు.

# దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు!

మొదటి తరువాయి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నట్టు చెప్పుకొనే జాతీయ పార్టీలకు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంతమంది ఫాలోవర్లు లేకపోవడం గమనార్హం. 141 ఏండ్ల కిందట ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి ఇన్‌స్టాలో 1.33 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, 46 ఏండ్ల కిందట ఏర్పడిన బీజేపీకి 88 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, ప్రారంభించిన ఐదు రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టా పేజీకి 1.6 కోట్ల మంది ఫాలోవర్లు రావడం గమనార్హం.

**కాక్రోచ్ ఈజ్ బ్యాక్**

సోషల్‌మీడియాలో సంచలనాలను సృష్టిస్తున్న సీజేపీ ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు.తెలంగాణ సమాచారం

**ట్రేడ్ మార్క్ దరఖాస్తులు**

సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ మూడు వేర్వేరు ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు దాఖలయ్యాయి. అయితే, సీజేపీని స్థాపించిన అభిజీత్ కాకుండా వేర్వేరు వ్యక్తులు ఈ దరఖాస్తులను దాఖలు చేయడం గమనార్హం. అజీమ్ అడంభాయ్ జామ్, అఖండ్ స్వరూప్ అనే వ్యక్తులతో పాటు కాక్రోచ్ జనతా పార్టీ అనే యాజమాన్య సంస్థ వేర్వేరుగా సీజేపీ పేరు కోసం దరఖాస్తులు చేసినట్టు సమాచారం.

# పుల్వామా దాడి సూత్రధారి హతం..

మొదటి తరువాయి

**న్యూఢిల్లీ:**

2019 పుల్వామా దాడి సూత్రధారుల్లో ఒకరైన హమ్జా బుర్హాన్ హతమయ్యాడు. పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో అతడిని గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిచంపారు. ముజఫరాబాద్‌లో ఈ ఘట న జరిగింది. పుల్వామాకు చెందిన బుర్హాన్ 2017లో ఉన్నత చదువుల నిమిత్తం పాక్ వెళ్లి అక్కడ నిషేధిత అల్–బడ్ సంస్థలో చేరి కమాండర్ స్థాయికి ఎదిగాడు.ఆ తర్వాత కశ్మీర్ తిరిగి వచ్చి యువతలో ఉగ్రవాద బీజాలు నాటాడు. ఫిబ్రవరి 14, 2019లో 40 మంది సీఆర్‌పీఫ్ జవాన్ల సజీవ దహనానికి కారణమైన పుల్వామా దాడితో పాటు కశ్మీర్‌లో పలు ఉగ్రవాద కార్యకలాపాల్లో అతడి ప్రమేయం ఉన్నది.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

మొదటి తరువాయి

విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద

ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల




సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# భగీరథ్ ముందస్తు బెయిల్‌పిటిషన్ తిరస్కరణ

-హైదరాబాద్

హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించు కునేందుకు హైకోర్టు అను మతి ఇచ్చి, ఆ వ్యాజ్యాన్ని కొట్టేసింది. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. అనంతరం పరారీలో ఉన్న భగీరథ్ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి గత శుక్రవారం అర్ధరాత్రి విచారణ నిర్వహించి తీర్పును రిజర్వ్‌లో ఉంచారు. తీర్పు వెలువడే వరకు అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని భగీరథ్ తరఫు న్యాయవాది చేసిన వినతిని కోర్టు తిరస్కరించింది. ఇదే సమయంలో శనివారం భగీరథ్



పోలీసుల అదుపులోకి వెళ్లారు. తనను పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులు ఇవ్వడం ప్రయోజనం ఉండదని పేర్కొంటూ, పిటిషన్‌ను ఉపసంహరించు కునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు లేఖ సమర్పించారు. ఈ అభ్యర్థనపై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ మాధవీదేవి పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే సంబంధిత దిగువ కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకునే స్వేచ్ఛను పిటిషనర్‌కు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ?నౌహీరా షేక్‌కు చుక్కెదురు పెట్టుబడిదారులను మోసం చేశారంటూ ఈడీ నమోదు చేసిన కేసులో నిందితురాలు నౌహీరా షేక్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఈడీ ప్రత్యేక కోర్టు జారీ చేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్ అమలును నిలిపివేతకు నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ ఈవీ వేణుగోపాల్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 7న ఈడీ ప్రత్యేక కోర్టు నౌహీరా షేక్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఆస్తులను వేలం వేసి బాధితులకు ఇచ్చేందుకు పిటిషనర్ సిద్ధంగా ఉన్నారని, విచారణకు సహకరిస్తున్నారని, ఎన్‌బిడబ్ల్యూను రద్దు చేయాలని న్యాయవాది కోరారు. దీనిపై హైకోర్టు, దిగువ కోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈడీకి నోటీసులు ఇచ్చి విచారణను వాయిదా వేసింది.

# విజయ్ తొలి మంత్రివర్గ విస్తరణ

మొదటి తరువాయి

దీనిపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, విశ్వనాథన్‌లకు విజయ్ క్యాబినెట్‌లో చోటు దక్కింది. కుమార్ వేదికపై ప్రమాణపత్రాన్ని చదువుతూ.. తన ప్రమాణస్వీకారాన్ని ముగించారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, కామరాజ్ (తమిళనాడు దివంగత నేత), రాహుల్ గాంధీ ల పేర్లను ప్రస్తావించారు. దీనిపై గవర్నర్ సీరియస్‌గా స్పందించారు. 'అది మీ ప్రమాణంలో భాగం కాదు' అంటూ మందలించారు. అనంతరం రాజేష్ కుమార్ తన ప్రమాణపత్రంపై సంతకం చేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

పాటపై మరో వివాదం..

ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముందు రాష్ట్ర గీతాన్ని చివరిలో ఆలపించడం పైనా వివాదం చెలరేగింది. కార్యక్రమంలో వందేమాతరం, జాతీయగీతం తర్వాత తమిళ గీతాన్ని ఆలపించడంపై వామపక్ష పార్టీలు అభ్యంతరం తెలిపాయి. దీనిపై సీపీఐ కార్యదర్శి ఎం.వీరపాండియన్ విలేకరులతో మాట్లాడుతూ.. తమిళనాడు గవర్నర్ రాష్ట్ర గీతానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జాతీయగీతాన్ని తాము గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే, ఈ వివాదంపై సీఎం విజయ్ దగ్గర తాము ప్రస్తావించామని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం తెలిపారు. గవర్నర్ పాల్గొనే అన్ని కార్యక్రమాల్లోనూ మొదట వందేమాతరమే ఆలపిస్తారని సీఎం స్పష్టం చేసినట్లు వెల్లడించారు. కాగా.. సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసిన రోజు కూడా ఇదే విషయంపై వివాదం తలెత్తింది. ఇక, కొత్తగా ఏర్పడిన తమిళనాడు ప్రభుత్వంలోకి టీవీకేకు చెందిన 21 మంది, కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు సహా మొత్తం 23 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# జూన్ 2 తర్వాత మద్యం ధరల బాదుడు!

**-తయారీ వ్యయం పెరగడమే**
**ధరల పెంపునకు ప్రధాన కారణం**
**-10 నుంచి 15 శాతం మేర**
**పెంపునకు మొగ్గు చూపుతున్న ప్రభుత్వం**
**-అధికారిక ప్రకటన వెలువడే అవకాశం**

**హైదరాబాద్**

తెలంగాణలో మద్యం ప్రియులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో త్వరలోనే అన్ని రకాల మద్యం, బీర్ల ధరలు పెరగనున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తర్వాత ధరల పెంపుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత కొంతకాలంగా మద్యం తయారీ



కంపెనీల నుంచి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వస్తోంది. ముడిసరుకుల ధరలు, ముఖ్యంగా సీసాల తయారీ ఖర్చు పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం, కమర్షియల్ గ్యాస్ ధరలు రెట్టింపు కావడం వంటి కారణాలతో సీసాల తయారీ వ్యయం 15 నుంచి 20 శాతం వరకు పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ధరలను సవరించాలని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మద్యం ధరల పెంపు, ఆదాయ వనరులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గతంలోనే ఓ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, పొరుగు రాష్ట్రాల్లోని ధరలను విశ్లేషించిన ఈ కమిటీ రాష్ట్రంలో 25 నుంచి 30 శాతం వరకు ధరలు పెంచవచ్చని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఒకేసారి ఇంత భారీగా పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో ప్రభుత్వం సుమారు 10 నుంచి 15 శాతం మేరకే పెంపునకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ పెంపు నిర్ణయం అమలైతే సాధారణ, మీడియం బ్రాండ్లతో పాటు ప్రీమియం బ్రాండ్ల ధరలు కూడా పెరగనున్నాయి. పెరిగిన ధరల ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం లభించనుండగా, మద్యం ప్రియులపై మాత్రం భారం పడనుంది. ఆర్థిక, అబ్కారీ శాఖలు దీనికి సంబంధించిన కసరత్తును ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

# కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం..

మొదటి తరువాయి

చేశారు. తెలంగాణలో తొలిసారిగా జరుగుతున్న ఈ పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నది కలిసే పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రమే కాళేశ్వరం. దేశంలో ప్రయాగ్‌రాజ్ తర్వాత ఇలాంటి త్రివేణి సంగమం ఉన్న రెండో ప్రదేశం ఇదే. ఇక్కడ స్నానం ఆచరిస్తే పాపాలు తొలగిపోయి, పునర్జన్మ నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ 12 రోజుల పుష్కరాలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 20 నుంచి 30 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ఎమ్మెల్యేలు, దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు

# పాక్ నుంచే పహల్గాం దాడి కుట్ర

న్యూఢిల్లీ:

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో 2025 ఏప్రిల్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ కేంద్రంగా నడిచిన భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. లష్కరే తొయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టిఆర్ఎఫ్) హ్యాండ్లర్లు పాకిస్తాన్ నుంచి ఈ దాడిని నడిపినట్లు ఎన్‌ఐఏ పేర్కొంది. అలాగే 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారాన్ని కూడా పాక్ నుంచే నడిపినట్లు ఎన్‌ఐఏ వెల్లడించింది.

పాక్ ఐపీ అడ్రస్ల గుర్తింపు– 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారం బట్టబయలు

ది రెసిస్టెన్స్ ఫ్రంట్ హ్యాండ్లర్లు పాక్ నుంచి ఈ ఉగ్రదాడికి వ్యూహ రచన చేసినట్లు ఎన్‌ఐఏ తెలిపింది. దాడి జరిగిన వెంటనే 'కశ్మీర్ ఫైట్' అనే టెలిగ్రామ్ ఛానల్ ద్వారా 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత స్వీకరించినట్లు ఎన్‌ఐఏ పేర్కొంది. అయితే అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు రావడం, ఐరాస భద్రతామండలి దాడిని ఖండించడంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గి తమ ఛానల్ హ్యాక్ అయిందని చెప్పినట్లు వెల్లడించింది. ఎన్‌ఐఏ సాంకేతిక దర్యాప్తులో 'కశ్మీర్ ఫైట్' ఛానల్ పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని బట్టగ్రామ్ ప్రాంతం నుంచి నడిచినట్లు తెలిసింది. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ – అఫీషియల్' అనే మరో ఛానల్ రావల్పిండి నుంచి నిర్వహించినట్లు గుర్తించింది. దాడిని భారత్ చేసిందన్న తప్పుడు ప్రచారాన్ని ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు పాక్ ప్రణాళికాబద్ధంగా నడిపించిందని ఎన్‌ఐఏ పేర్కొంది.

# పెరిక సంఘం ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్య రాణి గారికి ఘన సన్మానం



**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

లింగాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి కందుల సంధ్య రాణి గారిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియమించడం పెరిక సంఘానికి గర్వకారణమని సంఘ నాయకులు పేర్కొన్నారు.కందుల సంధ్య రాణి ప్రజాభిమానంతో ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా విజయం సాధించి ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, బీసీ వర్గాల అభ్యున్నతిలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆమె సేవలను గుర్తించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.సంధ్య రాణి పెరిక కుల బంధువులకు ఇంటి ఆడబిడ్డలా అండగా నిలుస్తూ, బీసీల ఐక్యత మరియు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలోని ఆమె నివాసంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంధ్య రాణి భవిష్యత్తులో కూడా బీసీ వర్గాల అభివృద్ధికి, సమాజ సేవకు మరింత కృషి చేయాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం , అసోసియేట్ అధ్యక్షులు గోవిందుల ఆనంద్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజుల అంజయ్య , ఆర్థిక కార్యదర్శి కందుల సత్యనారాయణ , కనకరాజు , మద్ది కుమార్ గారు, ఆకుల సత్యనారాయణ , మీస వికాస్ కందుల సతీష్, బోడకుంట రవీందర్, అలిశెట్టి సుమన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం - రైతుల తీవ్ర ఇబ్బందులు

**-తూకం వేసిన వడ్లను 24 గంటలలో మిల్లుకు తరలించాలి**

**-బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్**

**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

మెదక్ జిల్లా టేక్మాల్ యాసంగి ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ తీవ్రంగా విమర్శించారు.
బుధవారం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ముఖ్యమైన అంశాలు:**

కొనుగోలు కేంద్రంల వద్ద..రోడ్లపై వడ్ల కుప్పల వద్ద రాత్రింబవళ్లు రైతుల పడిగాపులు కాస్తున్నారు



వానాకాలం సాగుకు సిద్ధం చేసుకోవలసిన సమయంలో రైతులు ధాన్యం అమ్ముకోలేక కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.సెంటర్లు ఓపంచేయడమే కాదు వడ్లు మిల్లులకు వెళ్ళేవిదంగా చూడండి. లారీల కొరత: తూకం చేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడానికి లారీలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

4. అధికారుల పర్యవేక్షణ లోపం: కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు.రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

డిమాండ్లు:

1. ధాన్యం కొనుగోలును వెంటనే వేగవంతం చేయాలి.
2. తూకం చేసిన ధాన్యాన్ని 24 గంటల్లో మిల్లులకు తరలించాలి.
3. రైతులకు ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధర చెల్లించాలి.

ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని నాయికోటి భాస్కర్ హెచ్చరించారు.

## భారత సమాచార విప్లవ పితామహుడు మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి - ఘన నివాళులు అర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి




**మక్తల్ మే 21 (సామాజిక తెలంగాణ)**

ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి పేర్కొన్నారు దేశంలో సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి యువతకు నూతన అవకాశాల దారులు తెరిచిన మహానేత రాజీవ్ గాంధీ అని మంత్రి తెలిపారు కంప్యూటర్ విప్లవం టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కీలక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు యువత శక్తిపై అపార విశ్వాసం ఉంచిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మారని గుర్తుచేశారు 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో యువశక్తికి ప్రాధాన్యం పెంచారని మంత్రి పేర్కొన్నారు సాంకేతికతను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి దేశ అభివృద్ధిని వేగవంతం చేయాలన్న రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కూడా యువత అభివృద్ధి డిజిటల్ పురోగతి క్రీడలు మరియు ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్**





**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (21):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, గోపాల్‌పేట గోదాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఏదుట్ల గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అదనపు కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సక్రమంగా తూకం వేసి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు అలాగే రైస్ మిల్లులు మరియు గోదాముల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన అన్‌లోడింగ్ నిర్వహించాలని సూచించారు ధాన్యం రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో సీఈఓ రామ్మోహన్, ఐకెపి సావిత్రి తదితరులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21, (సామాజిక తెలంగాణ):**

జైపూర్ మండలం వేలాల గ్రామంలో గురువారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త స్రవంతి, ఉద్యాన అధికారి రఘునందన్ ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరై రైతులకు విలువైన సూచనలు అందించారు. ఎరువుల సమర్థ నిర్వహణ, అతి సూక్ష్మ యూరియా వాడకం, నేల పరీక్షల ఆవశ్యకత, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత, పచ్చి రొట్ట ఎరువుగా జీలుగ వినియోగంపై శాస్త్రవేత్తలు విపులంగా వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చని, ఖర్చులు తగ్గించుకొని లాభాలను పెంచుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి రైతులకు సాగులో మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ రాయలింగు, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి స్వర్ణలత, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యువనేత కంజర్ల ప్రణవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ కోట నీలిమ



**మే 21 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**

దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా సనత్ నగర్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంగణంలో కంజర్ల ఎల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంజర్ల అశోక్ యాదవ్ తనయుడు యువనేత కంజర్ల ప్రణవ్ యాదవ్ పర్యవేక్షణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కోట నీలిమ పాల్గొన్నారు, యువ నేత ప్రణవ్ యాదవ్ కోట నీలిమకు శాలువాలతో ఘనంగా సన్మానించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు ఆమె ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ప్రణవ్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఇటువంటి కార్యక్రమాలు చేసే వారికి నా సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు, అలాగే వందలాది మంది బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ దీపక్ జాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (21):**

గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పరామర్శించారు.గురువారం తెల్లవారుజామున 3 గంటలకు గుండె నొప్పితో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చంద్రశేఖర్ మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు చంద్రశేఖర్ ఉద్యోగరీత్యా ఏదైనా అవసరం ఉన్న తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేయవలసిందిగా కుటుంబ సభ్యులను ఆయన సూచించారు అదేవిధంగా గ్రామానికి చెందిన చెన్నూరు బుచ్చన్న పదవరోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఇటీవల డీలర్ వెంకటయ్య తండ్రి మషన్న మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, వనపర్తి పట్టణ అధ్యక్షులు శివన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## జనహృదయనేతకు జువ్వాడి వెంకన్న గారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

జువ్వాడి వెంకన్న జనహృదయనేతకు జన్మదిన వేడుకలు జననేత కు పూల మాలలు వేసి శాలువాలు కప్పి కేక్ కట్ చేయించినారు అనంతరం మిత్రులు మాట్లాడుతూ వెంకన్న ఇలాంటి బర్త్డేలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని తెలుపుతూ ఘనంగా వేడుకలను నిర్వహించినారు ఈ బర్త్ డే కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు దొంతుల శ్రీనివాస్ సర్వేష్ నాయక్ జియా గౌస్ హరి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక భారత రాజ్యంగా నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి**



సామాజిక తెలంగాణ

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనం లో జరిగిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 36 వ, వర్ధంతి కార్యమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాల లో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సాంకేతిక విప్లవం కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చారని . 21ఏళ్ల వయస్సు నుండి 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ అని. ఆయన బహుముఖ ప్రజ్ఞా శాలి అని ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సురవి నరసింహ గౌడ్, రాజీవ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జంగ్రు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎంఏ. ఖయ్యూం, కార్యదర్శి నల్ల నరసింహ, నాయకులు చింతల సాయిలు, ఆవుల యేసు దాసు, కంచర్ల జంగయ్య, మాదని గోపాల్, బండమీద ఎల్లయ్య, ఎండి. చాంద్ పాషా, ముత్యాల గణేష్,ఉదారీ యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కంచర్ల అశ్విన్ రెడ్డి




సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా , చౌటుప్పల్ మండలం న్యూస్, మే 21.

శ్రీ అందోల్ మైసమ్మ దేవస్థాన కమిటి చైర్మన్ గా శ్రీ కంచర్ల అశ్విన్ రెడ్డి గారు బాధ్యతలు గురువారం రోజున స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ బాబు, జూనియర్ సహాయకులు సత్తిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వల్లూరి శివ ప్రసాద్,ఆలయ ధర్మకర్తలు. శ్రీ జొన్నగంటి దాసు,దేప రాజీవ్, పంతంగి రమేష్,ఈడుదుల బాబు యాదవ్, సిద్దిపేట ఆనంద్ రెడ్డి,మన్నే మహేందర్ రెడ్డి,బొంతల యువ రాజు,వెంకీర్యాల శివ చారి,బాలాగోని శ్రీకాంత్ గౌడ్,దౌడి రాజేష,చిట్టంపల్లి సబిత మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

**సీడీసీ చైర్మన్ ముబిన్.**

జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 21



జహీరాబాద్ నియోజకవర్గం లో సి డి సి కార్యాలయం ఎట్టకేలకు రంగులు మారుతుంది. కార్యాలయానికి సి డి సి చైర్మన్ శ్రీకారం చుడుతున్నారు. కార్యాలయానికి సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి స్వయంగా వచ్చి చైర్మన్ మొబిన్ తో మాట్లాడి అభివృద్ధి దిశగా కార్యాలయానికి రంగులు మారుతున్నాయి. ఈ విషయంపై సిడిసి చైర్మన్ మాట్లాడుతూ చెరుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మొహమ్మద్ ఆఖమల్లి, అబ్దుల్ హమీద్, మొహమ్మద్ సలావుద్దీన్ తదితరులు ఉన్నారు

# నిరుద్యోగులకు 44 సంవత్సరాల వయోపరిమితి పెంచడం అంటే ఇప్పట్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేనట్లే

**-టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి.**

సామాజిక తెలంగాణ వనపర్తి మండలం మే 21 న్యూస్ ప్రతినిధి.

నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి,

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ద్వారా నియామక పత్రాలు పంచి మేమే ఉద్యోగాలు ఇచ్చినామని ప్రగాల్భలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాలైనా నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించలేదని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని గంధం




పరంజ్యోతి తీవ్రంగా విమర్శించారు, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంచనకు మించి ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతిచ్చారని దానివల్ల లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులుగా మారారని వారందరూ నేడు రోడ్డున పడ్డారని అన్నారు, జాబ్ కార్డు అంటివి జాబ్ క్యాలెండర్ అంటివి అంగన్వాడీలో ఉద్యోగాలు అంటివి, టీచర్ల ఉద్యోగాలాంటివి, పోలీసుల ఉద్యోగాలు అంటివి, గ్రామాధికారుల పోస్టు లాంటివి, సర్వేయింగ్ టెక్నికల్ పోస్టు లాంటివి, కండక్టర్ డ్రైవర్ పోస్ట్ లాంటివి ఏ ఉద్యోగాలు వేయకుండా రెండున్నర సంవత్సరాలు గడుపుకుంటూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటూ చెలగాట మాడుతున్నావు ఇది ఎంతవరకు సమంజసం త్వరలో నిరుద్యోగులందరూ నీకు తగిన గుణపాఠం చెబుతారు జాగ్రత్త.

గంధం పరంజ్యోతి
భారత రాష్ట్ర సమితి పార్టీ
మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి టౌన్

# రాజీవ్ గాంధీ ఆలోచన విధానాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుంది

**-ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు**

గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (21):

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు మంద సత్యశీల రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, వనపర్తి జిల్లా జనరల్ సెక్రటరీ శివన్న, ధీరమల్లు యాదవ్ లా ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన ఆయన, భారతదేశ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా నిలిచారని తెలిపారు. శ్రీలంకకు చెందిన తమిళ తీవ్రవాద



సంస్థ ఎల్‌టిటిఈ నిర్వహించిన మానవ బాంబు దాడిలో ఆయన మరణించడం దేశానికి తీరని లోటని అన్నారు. ప్రతి సంవత్సరం మే 21న జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. సాంకేతికత, టెలికాం రంగం, గ్రామీణ వికేంద్రీకరణ వంటి అంశాల్లో రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చాయని పేర్కొన్నారు. ఆయన కలలు, దూరదృష్టి, దేశాభివృద్ధిపై ఉన్న నిబద్ధత భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆలోచన



విధానాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. సుధాకర్ రావు, గోపాల్‌పేట్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం.డి బాలపీరు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్, తాడిపర్తి గ్రామ సర్పంచ్ లోకా రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, పీర్య నాయక్, కొంకలి కృష్ణయ్య, శ్రీనివాస్ చారి, అబ్దుల్లా, యాదగిరి, కొంకలి శ్రీశైలం, వడ్డేమాన్ శివ, రాజా వర్ధన్ గౌడ్, బత్తుల శ్రీశైలం, గోపాల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**-దేప శ్యాంసుందర్ ముదిరాజ్**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 21

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క రవీందర్ గారి ఆదేశాల అనుసారం... చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్‌డచౌటుప్పల్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీ. గౌస్ ఖాన్, ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఈడుదుల ఇంద్రసేన యాదవ్, పక్కిర్ వంశీధర్ రెడ్డి, ఉప్పరి అనిల్ కుమార్, అత్తపురం సంతోష అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పక్కిర్ ప్రభాకర్ రెడ్డి, ఆంధోళ్ మైసమ్మడ రామలింగేశ్వర స్వామి డైరెక్టర్లు జొన్నగంటి దాసు ,మన్నె మహేందర్ రెడ్డి, బొంతల యువరాజ్ ,సిలువేరు శంకర్ ,ఎల్లంకి లింగచారి, దౌడి లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడుదుల హరిప్రసాద్, మహ్మద్ గాలిబ్ ఖాన్, ఎం.డీ. బాబా ,సిలువేరు బాలయ్య, ఈడుదుల జంగయ్య, చామట్ల ప్రభాకర్, ఈడుదుల కేశవ్ యాదవ్, ఈడుదుల పరమేష్ యాదవ్, ముదిగొండ మహేష్, చందుపట్ల సాయి నేత, మహంకాళి పృథ్వి, సందగళ్ల నవీన్ గౌడ్ ,షేక్ అహ్మత్ ,రహ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలి

**-డి ఎస్పీ రవీందర్ యాదవ్**



భువనగిరి, మే 21సామాజిక తెలంగాణ

భువనగిరి, రూరల్ పోలీస్ స్టేషన్ ను డి ఎస్పీ బి. రవీందర్, యాదవ్ సందర్శించి పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం మరియు ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన, మాట్లా డుతూపోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషనర్లతో రిసెప్షన్ అధికారి మరియు సిబ్బంది స్నేహపూర్వకంగా, మర్యాద పూర్వకంగా, మాట్లాడినప్పుడే ఫిర్యాదుదారులు సంతృప్తి చెందడంతో పాటు పోలీస్ శాఖపై గౌరవ భావం పెరుగు తుందని సూచించారు. ప్రజలకు త్వరితగతిన పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులు మరియు ఫైల్స్‌ను "5ఎ విధానం" ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలని, స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, మరియు శుభ్రమైన వాతావరణంలో ఉంచాలని సూచించారు. రికార్డులు, ఫైల్స్ నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భనలో భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ ఎం. అనిల్ కుమార్, కె. శివ శంకర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'జవాబుదారీగా మాట్లాడాలి - వాస్తవాలను గుర్తించాలి"

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచన**




నల్గొండ బ్యూరో మే 21 .సామాజిక తెలంగాణ.. ఆనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలపై, ప్రజాస్వామ్య పరిస్థితులపై ఎన్నో విమర్శలు చేశారు. కానీ నేడు అవన్నీ ఆయన మర్చిపోయినట్టు, మాఫీ అయినట్టుమాట్లాడుతున్న తీరును చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల అన్నారు.ఈరోజు తెలంగాణలో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వీరేశం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తపరచుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఆ నాడు ధర్నా చౌక్ ఎత్తి వేసింది ఆ ప్రభుత్వం ఐతే , ఈరోజు ధర్నా చౌక్‌ను పునరుద్ధరించి ప్రజాస్వామ్య హక్కులను తిరిగి తీసుకువచ్చింది ఈ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.మాజీ IPSగా బాధ్యతాయుతంగా మాట్లాడాలి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై అయన గడీల పాలన అని విమర్శించిన విషయాన్నీ గుర్తు చేస్తూ మళ్ళీ అదే పార్టీలో చేరి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏముంది అని ప్రశ్నించారు. బండి బగీరథ్ విషయంలో ముందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, కేసు దర్యాప్తు చట్టపరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు.తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసులపై అనవసర విమర్శలు చేయడం తగదని, దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక మోడల్‌గా నిలిచిందని వీరేశం గారు కొనియాడారు. ఈ రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ పనితీరు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు .ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోంది మా ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోందని, ఎవరిపైనా పక్షపాతం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం మానుకుని వాస్తవాలను గుర్తించాలని వీరేశం కోరారు.

# దేవుడి మాన్యం దేవుడికే చెందాలి

**-డిడిఎన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ రావ్**



సామాజిక తెలంగాణ దోమ మండలం మే21
దేవుడి మాన్యం దేవుడికే చెందాలని వికారాబాద్ జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ రావ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక తనిఖీలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం దోమ మండల పరిధిలోని పన్నెండు డిడిఎన్ దేవాలయాలకు రెండు రోజులు పరిధిలో తనిఖీ నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక తనిఖీ అధికారి వెంకటేష్ (బిఆర్పి) గురువారం దోమ, మోత్కూర్, దొంగ ఎంకెపల్లి, బాసుపల్లి, బొంపల్లి తండా, పాలేపల్లి దేవాలయాలలో తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఏ పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, చిలకమర్రి గోడౌన్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్





**-కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..**

నల్గొండ బ్యూరో మే 21 .సామాజిక తెలంగాణ. పి.ఏ.పల్లి మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చిలకమర్రి ధాన్యం నిల్వ గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, నిల్వ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, రైతులకు చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కొనుగోలు నుండి మిల్లింగ్ వరకు ప్రతి దశలో పారదర్శకత, సమయపాలన ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ నవీన్, ఎస్ఐ నరసింహ, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఐకేపీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల తర్వాత పాలవరం గౌడ సంఘానికి లైసెన్స్



సామజిక తెలంగాణ మే21 అనంతగిరి
పాలవరం గ్రామ గౌడ సంఘానికి 15 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ లైసెన్స్ మంజూరుకావడంతో గ్రామ గౌడ కులస్తుల్లో ఆనందం నెలకొంది. ప్రభుత్వ గుర్తింపు లేకపోవడంతో ఇన్నేళ్లుగా సంక్షేమ పథకాలు, వృత్తికి సంబంధించిన ప్రభుత్వ ప్రయోజనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు.ఈ సమస్యను గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షుడు, సర్పంచ్ కాసాని వెంకయ్య ఉపసర్పంచ్ వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పలుమార్లు అధికారులను కలిసి సమస్య తీవ్రతను వివరించడంతో స్పందించిన అధికారులు సంఘానికి లైసెన్స్ మంజూరు చేశారు. లైసెన్స్ మంజూరుతో గౌడ వృత్తిదారులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు లభించడంతో పాటు సంక్షేమ పథకాలు అందే అవకాశం ఏర్పడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ గౌడ వృత్తిని కాపాడేందుకు సర్పంచ్ కాసాని వెంకయ్య, ఉపసర్పంచ్ వెంకన్న, పాలకవర్గం నిరంతరం కృషి చేశారని గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి పాలవరం గౌడ సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణాదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్





నల్గొండ బ్యూరో మే 21 .సామాజిక తెలంగాణ. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ.43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ.83 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో



ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమని తెలిపారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, సిఫార్సులు నడవవని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్.ఐ లు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# శాలిగౌరారం మండలంలో విషాదకర ఘటన

**-వరి కొయ్య మంటల్లో చిక్కుకొని రైతు మృతి**



శాలిగౌరారం, మే 21, (సామాజిక తెలంగాణ):- ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎన్జీ కొత్తపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.ఎస్ ఐ డి. సైదులు తెలిపిన వివరాల ప్రకారం,గ్రామానికి చెందిన నూనెముంతల సత్తయ్య (72)తన వ్యవసాయ పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టే క్రమంలో ఒక్కసారిగా మంటలు భారీగా చెలరేగాయి.దీంతో మంటలు ఆయనను చుట్టుముట్టడంతో పాటు తీవ్రంగా వ్యాపించిన పొగలో చిక్కుకుని ఊపిరి ఆడక అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.ఈ ఘటనను గమనించిన స్థానికులు,బంధువులు వెంటనే అతన్ని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.మంటల ప్రభావంతో సత్తయ్య చేతులు,కాళ్లు,ముఖంపై తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి కుమారుడు వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.అనంతరం శవపరీక్ష నిమిత్తం మృత దేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ సైదులు తెలిపారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కథ రోజుకో మలుపు బాధితులకు న్యాయం జరిగేనా




మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం ఎరువుల కర్మాగారం ఫ్యాక్టరీ లో.. కాంట్రాక్ట్ ఉద్యోగాలు లో గతం లో ఒక సంఘం జరిగిన అవినీతి అక్రమాల పైన ప్రశ్నించే గొంతుకగా నిన్న ఎఫ్సీఐలో సంఘముగా ఏర్పడి బాధితులకు న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తామని గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికుల వద్ద డబ్బులు తీసుకున్న వ్యక్తులకు బహిరంగనే హెచ్చరించినారు బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసే వరకు మేము పోరాటాలు చేస్తూనే ఉంటామని కమిటీ తీర్మానాలు చేసుకోవడం జరిగినది బాధితులకు తవ్వుతున్న కొద్ది రోజుకో కొత్త వ్యక్తుల పేర్లు వెలుగులోకి వస్తున్నాయి సమస్య సద్దు మనిగింది అని ఊపిరి పీల్చుకునే లోపు దళారులకు తేనె పుట్ట కదులుతుందని భయఆందోళన మొదలైంది ఈ తేనెటీగ ఎవరిని కొడుతుందో దోచుకొని దాచుకున్న డబ్బులు మళ్ళీ తిరిగి కట్టాలేమో అనే భయంతో లీడర్లు మాజీలు వారి అల్లుళ్ళుకు వెన్నుపూసలో వణుకు మొదలైనది ఈ కమిటీ తో బాధితులకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూద్దాం కొత్త పురుడు పోసుకుంటున్నది ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితులు సంఘం.

## మహిళా పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సి.ఐ గారిని సన్మానించిన నాయకులు




మే సామాజిక తెలంగాణ గోదారిక న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న మహిళ పోలీసు స్టేషన్ కు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రమేష్ బాబు గారిని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఎం ఎ గౌస్, వై.లెనిన్, తొడుపునూరి రమేశ్ కుమార్ లు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రమేశ్ బాబు సి.ఐ గారు జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో పని చేసి ప్రజలకు సేవలు అందిస్తూ మంచి అధికారిగా మన్ననలు పొందారని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## చికిత్స పొందుతూ మరణించిన సత్యనారాయణ

**- గ్రామంలో సుఖ సముద్రంలో మునిగిపోయారు**



సామాజిక తెలంగాణ ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ... మృతి చెందిన సత్యనారాయణ తన అవయవాలను దానం చేసి ఐదుగురికి పునర్జన్మ ను ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన రామోజీ పల్లి సత్యనారాయణ (39) అదే గ్రామానికి చెందిన షరీఫ్ తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో సదాశివపేట సమీపంలో వెనకాల నుంచి కారు ఢీ కొట్టింది. వీరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించారు. సత్యనారాయణ తలకు బలమైన గాయం అయ్యి రెండు రోజులు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.సత్యనారాయణ మృతితో కుటుంబ సభ్యులు పుట్టేడు దుఃఖంలో ఉండి కూడా అవయవాలను దానం చేసి ఐదు మంది ప్రాణాలను కాపాడారు. సత్యనారాయణ బాడీ నుంచి కిడ్నీలు, కళ్ళు, లివర్, లను సేకరించి ఐదు మందికి అమర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష సమావేశం: ఘట్కేసర్ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం

సామాజిక తెలంగాణ ఘట్కేసర్ మే21

ఈరోజు మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాగోల్ లోని స్వాగత్ గ్రాండ్ హోటల్ లో అఖిలపక్షం సమీక్ష సమావేశం జరిగిన సందర్భంగా మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు, GHMC లో విలీనమైన మున్సిపల్ మాజీ చైర్మన్లు మరియు మాజీ కౌన్సిలర్లు, అధికారులు, హాజరవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై గౌరవ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడడం జరిగింది. ఘట్కేసర్ సర్కిల్ -6, పరిధిలో మంచినీటి సమస్య మరియు పార్కుల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతూ... గౌరవ మాజీ మంత్రివర్యులు, స్థానిక



శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి గారు ఇచ్చిన వినతిపత్రాన్ని గౌరవ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గారు వఅఝం చేసి, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ( MMC ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి గారికి ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ vip పట్నం మహేందర్ రెడ్డి గారు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గారు, మాజీ



ఎమ్మెల్యే శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి గారు, డిసిసి అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మేడ్చల్ బిజెపి ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సహజ వనరులను దోచుకుంటున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికార గర్వంతో అక్రమ పనులు రచ్చ గుట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్న వైనం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపణ అంతర్గం: అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులో ఉన్న రచ్చ గుట్ట నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, దీనికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహకరిస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన గురువారం మట్టి తవ్వకాలు జరుగుతున్న రచ్చ గుట్ట పరిసరాలను పరిశీలించారు. ఈ గుట్టపై ఎలాంటి తవ్వకాలు జరపవద్దని కోర్టు స్టే ఉన్నప్పటికీ ప్రభుత్వ అండదండలతో ఎమ్మెల్యే ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో లింగాపూర్ సమీపంలో ఉన్న గుట్టను సైతం మట్టిని అక్రమంగా తరలించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లారీల ద్వారా అక్రమంగా తరలిస్తూ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే 20 కోట్ల విలువ చేసే మట్టిని దౌర్జన్యంగా తరలించారని అన్నారు. ఈ విషయంలో కనీసం మైనింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సహజ వనరులు



దోచుకోవడం వల్ల భవిష్యత్తులో పర్యావరణానికి పెనుముప్పు తయారవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమంగా సహజ వనరులను దోచుకోవడం సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని... లేదంటే లీగల్ గా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అధికారం అడ్డం పెట్టుకొని అక్రమాలు పాల్పడితే ఊరుకునేది లేదని, భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలు, రైతులు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి- శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య- మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్ పటేల్, గోలి ప్రకాష్, గుడి రమేష్ రెడ్డి, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కడర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ అమలు చేయాలి



పాపన్నపేట, సామాజిక తెలంగాణ,మే:21.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులను మినహాయించడం హేయమైన చర్య అని తపస్ మెదక్ జిల్లా కార్యదర్శి మంగ నర్సింలు పేర్కొన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్ల కోసం ప్రతిపాదించిన నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలులో సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రిటైర్డ్ ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వివక్షను వ్యతిరేకించారు.ఉద్యోగంలో ఉన్నంత కాలం మూల వేతనం నుండి 1.5 శాతం నిధులను కట్ చేసుకుని క్యాష్‌లెస్ వైద్యం అందించి, రిటైర్ అయిన మరుక్షణమే హెల్త్ కార్డులు చెల్లవనడం ఏ రకమైన న్యాయం? అని ఆయన ప్రశ్నించారు. ఎవరికైనా వృద్ధాప్యంలోనే వైద్యం అత్యంత అవసరమన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులందరికీ నూతన హెల్త్ స్కీం కింద పూర్తి స్థాయి క్యాష్‌లెస్ వైద్యం అందేలా జీవోలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

## భార్యతో గొడవ గదిలోకి వెళ్లి ఆత్మహత్య




పాపన్న పేట, సామాజిక తెలంగాణ, మే:21

కుటుంబ కలహాలు సంతాన లేమితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చికోడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బోయిని పర్వయ్య, అనూషమ్మ లకు ఇరువురు కుమారులు కాగా పెద్ద కుమారుడు సంగమేశ్వర్, చిన్న కుమారుడు సాయిబాబా (32) లు కాగా ఇరువురి కుమారులకు వివాహాలు జరుపగా చిన్న కుమారుడు సాయిబాబా పని పాట చేయకుండ సంసారం పట్టింపులేక తిరుగుతూ భార్య వాసవి తో గొడవలు చోటుచేసుకుంటుండమే కాక సంతానం లేక పోవడం మూలంగా గొడవలు జరుగు తుండేవి. బుధవారం భార్య భర్తల మధ్య గొడవ చేసుకోవడం తో మధ్యాహ్నం ఇంటిలోని గదిలోకి వెళ్ళి తలుపు గడియ వేసుకోవడం తో అనుమానం వచ్చిన భార్య వాసవి, అత్త అను షమ్మ కు తెలుపడంతో ఇరువురు వెళ్ళి గడియ తీయాలని పిలిచినా పలుక కాపోవడంతో పెద్ద కుమారుడు సంగమేశ్వర్ సహాయం తో గడ్డపార తలుపులు సందు చేసుకొని చూడగా దూలనికి చీర తో ఊరి వేసుకొని ఉండడాన్ని గమనించి వెంటనే పాపన్న పేట పోలీసుల కు సమాచారం అదివ్వడం తో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి. మృతుడి తల్లి అనూషమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యప్తు చేస్తున్నట్లు పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్, తెలిపారు. కాగా మృతుడికి భార్య వాసవి, తల్లి అను షమ్మ ఉన్నారు.

# కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి - మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ మే 21 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ నియోజకవర్గం రుద్ర సముద్రం గ్రామంలో కంటి శస్త్ర చికిత్స చేసుకున్నవారికి మందులు కళ్లద్దాలు పండ్లుడ బ్రెడ్లు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవాసమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారు అన్నారు రుద్ర సముద్రం గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో రుద్రసముద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరం లో శస్త్ర చికిత్సలు చేసుకున్న వారిని గ్రామంలో మంత్రి కలిసి వారి ఆరోగ్య భద్రత పట్ల జాగ్రత్తలు చెప్పడంతో పాటు మందులు పండ్లుడ బ్రెడ్లు అందించారు నియోజకవర్గ వ్యాప్తంగా వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే వందలాది మంది కి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు అందించామని వ్యవస్థాపకులు అల్మూరి రవికుమార్ తెలిపారు పేదల వైద్యః కోసం మంత్రి వాకిటి శ్రీహరి అహర్నిశలు కృషి చేస్తున్నారని దసరావరకు 150పడకల ఆసుపత్రి ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు మక్తల్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి గారి కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా సర్పంచ్ లింగప్ప ఉప సర్పంచ్ రామ్ లింగప్ప వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేల కనీస వేతనం నిర్ణయించాలి

**-సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు**
**-జె.చంద్రశేఖర్ డిమాండ్**
**-ముఖ్యమంత్రి ప్రకటించిన పెంపుపై సీఐటీయూ అసంతృప్తి**



**నవతెలంగాణ – మేడ్చల్ కలెక్టరేట్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని, పెరిగిన ధరలు, జీవన వ్యయానికి అనుగుణంగా కనీస వేతనాలను పెంచాలని సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల అభిప్రాయాలు, కనీస వేతనాల సలహా మండలి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ పరిధిలోని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల పెంపును ప్రకటించడం, దాదాపు 14 సంవత్సరాల తర్వాత చేసిన ఈ సవరణ కార్మికుల ఆశలను నెరవేర్చలేదని చంద్రశేఖర్ పేర్కొన్నారు. జూన్ 2, 2026 నుంచి సవరించిన వేతనాలు అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, కోటి మందికిపైగా కార్మికులకు నిజమైన ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు లేవన్నారు. రాష్ట్రాన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా మూడు జోన్లుగా విభజించి వేతనాలు వేర్వేరుగా నిర్ణయించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా అన్ని రంగాలకు ఒకే తరహాలో నాలుగు కేటగిరీలుగా విభజించి వేతనాలు నిర్ణయించడం వల్ల వివిధ పనుల స్వభావానికి అనుగుణంగా ఉన్న వేతన వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.16 వేలు, సెమీ స్కిల్డ్‌కు రూ.17 వేలు, స్కిల్డ్‌కు రూ.18,500, హైస్కిల్డ్‌కు రూ.20 వేలు నిర్ణయించినప్పటికీ, ఇప్పటికే కాంట్రాక్టు కార్మికులు పొందుతున్న వేతనాలతో పోలిస్తే పెద్దగా పెరుగుదల లేదన్నారు. కొన్ని కేటగిరీల్లో ప్రస్తుతం అమలులో ఉన్న జీవో నెం.4 కంటే తక్కువ వేతనాలు ప్రకటించారని విమర్శించారు. స్కిల్డ్ కార్మికుడికి ప్రస్తుతం రూ.19,572 వేతనం ఉండగా, కొత్త ప్రకటనలో రూ.18,500 మాత్రమే నిర్ణయించడం వెనుక ఉద్దేశమేంటని ప్రశ్నించారు. 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకుని శాస్త్రీయంగా లెక్కిస్తే కనీస వేతనం రూ.32 వేలకు చేరుతుందని తెలిపారు. అయినప్పటికీ కార్మిక సంఘాలు రాజీగా రూ.26 వేల కనీస వేతనం కోరుతున్నాయని చెప్పారు. కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహా మండలి సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రకటించిన వేతనాలను సవరించాలని సీఐటీయూ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు జె.చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ - కుర్వ పల్లయ్యపై దాడి

**- రాజకీయంగా ఓర్వలేకనే కుట్రతో పనిగట్టుకుని మూకుమ్మడి దాడి**
**-కుర్వ పల్లయ్య బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్**
**- జోగులాంబ గద్వాల జిల్లా**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 :**
ఐజ మండలం సంకాపురం గ్రామంలో గురువారం కొంతమంది స్వార్థపూరిత నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేకనే పొలం విషయంలో కొంతమంది వ్యక్తులను పుసిగొలిపి మూకుమ్మడిగా నాపై దాడి చేయించడం హేయమైన చర్య అని బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోపించారు. నాపై దాడికి పూనుకున్న వ్యక్తులను అరెస్టు చేసేదాకా వెనుకాడబోనని అన్నారు.

## బక్రీద్ పండుగను శాంతి పూర్వక వాతావరణం లో నిర్వహించుకోవాలి

**-పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్**



**భువనగిరి,మే 21 సామాజిక తెలంగాణ**
బక్రీద్,పండుగ సందర్భంగా భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్,అధ్యక్షతన యాదాద్రి జిల్లా ఎస్పీ,మరియు డి ఎస్పీ ఆదేశాలతో శాంతి సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొని మాట్లా డుతూ త్యాగాలకు ప్రతీక అయిన టువంటి బక్రీద్ పండుగ ను కుల మతాలకు అతీతంగా అందరు కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ శాంతి సమావేశం లో ఇరు వర్గాల కుల పెద్దలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కల్వర్టును ఢీకొన్న కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు





**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వనపర్తి నుంచి పెబ్బేరు మీదుగా స్వగ్రామమైన చుక్కాయిపల్లికి వెళ్తున్న టీఎస్ 09 ఈఆర్ 7999 నంబర్ గల కారు అదుపు తప్పి కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చుక్కాయిపల్లి మాజీ రెండవ వార్డ్ కౌన్సిలర్ బద రెడ్డి రమేష్ బాబు యాదవ్, ఆయన భార్య అనిత తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరిలో ఒక్కరికి ఒక కాళ్ళు ఒక్కరికి రెండు కాళ్ళు విరిగినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని ఈఎంటీ మేకల శ్రీధర్, పైలెట్ రాఘవేందర్ తెలిపారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బందిని దగడపల్లి గ్రామస్తులు అభినందించారు.

## "కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పదవి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న నాగారం శంకర్"



**భువనగిరి,మే 21సామాజిక తెలంగాణ**
సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్,పార్టీ అనుబంధ విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పదవికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని న్యూ వివేరా హోటల్ లో జరిగింది. ఈ సందర్భంగా దరఖాస్తులను,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్య కిరణ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య,మరియు ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్యకిరణ్ ను కలిసి ఎస్సీ విభాగానికి చైర్మన్ పదవి తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం శంకర్ మాట్లాడుతూ గత ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు చేసానని ఏనాడూ కూడ పదవి ఆశించలేదని అన్నారు. అదే విధంగా ఎన్నో అసెంబ్లీ మరియు ఎంపి ఎన్నికల్లో ఎస్సీలను ఏకం చేసి గెలిపించడం జరిగిందని అన్నారు. కావున ఎస్సీ సెల్ చైర్మన్ పదవిని తనకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టీపీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు దర్గా హరిప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తార టీ కేఫ్ ను ఘనంగా ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



**మే 21 బల్కంపేట్ (సామాజిక తెలంగాణ)**
బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో తార టీ కేఫ్ ప్రొప్రైటర్స్ వేణు విష్ణు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తారా కేఫ్ ను ఘనంగా ప్రారంభించారు ముందుగా ఎమ్మెల్యే తలసానికి వేణు విష్ణు కుటుంబ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొకేను అందజేశారు, ప్రోపరేటర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే తలసాని, ఈ కార్యక్రమంలో అమీర్పేట్ మాజీ కార్పొరేటర్ నమన శేషు కుమారి, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్తా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి కాసాని ప్రకాష్ గౌడ్, కొత్తపల్లి రమేష్ గౌడ్, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్, కొత్తపల్లి అర్జున్ గౌడ్, పీయూష్ గుప్తా, గోపిలాల్ చౌహాన్, ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్, హరి సింగ్ జాదవ్ ,యువ నాయకులు కొత్తపల్లి అరుణ్ గౌడ్, పలరం బండి మధు, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పార్టీలో ఉండవలసిన విధానాలు - మద్దిశెట్టి సామేలు పిలుపు

**- పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు ముఖ్యమైన అంశాలు**

సామాజిక తెలంగాణ మే 21 సరోజినాపురం
నిజాయితీ
నిబద్ధత
సిద్ధాంతాలపై అవగాహన
పార్టీ పట్ల అంకితభావం
పార్టీకి సమయం కేటాయించడం
ప్రతి వ్యక్తిలో ఉండవలసిన గౌరవం
మహిళల పట్ల
తల్లిదండ్రుల పట్ల గౌరవం
దేశం పట్ల
రాష్ట్రం పట్ల గౌరవం
నాయకత్వానికి అవసరమైన లక్షణాలు:
మనం చేసే పనిపై నమ్మకం
"చేయగలం" అనే సంకల్పం
ప్రజల సమస్యలపై నిరంతర ఆలోచన

**నా ఉద్యమ జీవితం:**
2001లో ప్రారంభమైన నా ఉద్యమ జీవితం
2026 వరకు అదే నిజాయితీ, అదే నమ్మకం, అదే నిబద్ధతతో ప్రజా సమస్యలపై పోరాటం

**పార్టీ ఇచ్చిన బాధ్యత:**
పార్టీ మనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినప్పుడు పార్టీని బలోపేతం చేయాలి
మనపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి
జీవితంలో ఎదురయ్యేవి:
కష్టాలు
ఇబ్బందులు
కేసులు
అవమానాలు
అపనిందలు
ఇవన్నీ భరిస్తూ ముందుకు సాగితే జీవితం పచ్చని చెట్టు నీడలా ఉంటుంది.
కష్టానికి గుర్తింపు తప్పకుండా వస్తుంది:
నిజాయితీగా పని చేసిన వారిని జాతీయ నాయకత్వం ఎప్పటికైనా గుర్తిస్తుంది
ఈరోజు కాకపోయినా రేపైనా కష్టానికి ప్రతిఫలం ఉంటుంది
నా జీవితం ఒక ఉదాహరణ:
రోజుకు ?15 కూలి పని చేసిన నేను
ఈరోజు మూడు రాష్ట్రాల ఇన్‌చార్జ్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా పని చేస్తున్నాను
అది నా కష్టానికి వచ్చిన గుర్తింపు
పార్టీలోకి ఎందుకు రావాలి
వ్యక్తిగత ఆశల కోసం కాదు
ప్రజల సంక్షేమం కోసం రావాలి
పార్టీ కోసం నిస్వార్థంగా పని చేయాలి
నా పోరాటం:
మన అనుకున్న వాళ్లే కేసులు పెట్టారు
అవమానించారు
ఎన్నో ఇబ్బందులు పెట్టారు
అయినా నా సంకల్పాన్ని వదిలిపెట్టలేదు.
బంతిని గోడకి కొడితే ఎంత వేగంగా తిరిగి వస్తుందో, అంతే వేగంగా మళ్లీ ప్రజల్లోకి వచ్చి పని చేశాను.

**నా పిలుపు:**
వ్యక్తి పూజలు పక్కన పెట్టాలి
పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన అజెండా కావాలి
రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల సమస్యల విషయంలో వారధిలా నిలవాలి
విమర్శలను ఎలా చూడాలి?



ఒక వ్యక్తి ఎదుగుతున్నప్పుడు 10 మంది విమర్శిస్తారు
అది మన ఎదుగుదలకు గుర్తు
బాధపడాల్సిన అవసరం లేదు

**నా చిన్ననాటి పరిస్థితులు:**
17 ఏళ్ల వయసులో ఆకలితో అలమటించాను
బట్టలు లేని రోజులు చూశాను
ఇల్లు లేక జీవించాను
తినడానికి తిండి లేని పరిస్థితులు ఎదుర్కొన్నాను
అలాంటి సమయంలో ప్రజా సమస్యలపై శాంతియుత పోరాటమే నాకు జీవితాన్ని ఇచ్చింది.
మద్దిశెట్టి సామేలులి
జాతీయ కార్యవర్గ సభ్యులు -- ఎన్వైసీ
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్
ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి

## పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గోపిశెట్టి వీరన్న



మందమర్రి మే 21, (సామాజిక తెలంగాణ): మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా గోపిశెట్టి వీరన్నను నియమించినట్లు మంచిర్యాల డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వీరన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి డా"గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్**
**- గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఉదయం తొందరగా పనులకు వెళ్లాలని సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదాగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకునేల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు, మరియు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అలాగే పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు, తారాచంద్, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యరెడ్డి, రామన్ గౌడ్, తదితరులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# రైతు ఆత్మహత్యలు అవస్తవం ధైర్యంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



పాపన్న పేట,(మెదక్) సామాజిక తెలంగాణ,మే:21
జిల్లాలో ఇటీవలే ధాన్యం కొనుగోలు కారణంగా రైతు ఆత్మహత్య అనే వార్తలు అవాస్తవమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఖండించారు . ధాన్యం కొనుగోలు సందర్భంలో రైతు ఆత్మహత్య అనే కథనంపై జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆమె మాట్లాడారు కుటుంబ కలహాలు వివిధ కారణాలతోనే జరిగినట్లుగా తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కొన్ని పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో వాస్తవ పరిస్తితి నివేదిక ప్రకారం రైతు తన కుటుంబం లోని కలహాల కారణంగా ఆత్మహత్య కి పాల్పడినట్లు తెలిసినది. ఇందులో ధాన్యం కొనుగోలు చేయకపోవటం కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు అన్నది అవాస్తవం. అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 2 లక్షల 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగి, రైతుల ఖాతాల్లో రూ.311 కోట్లను 28,521 మంది రైతులకు నేరుగా జమ చేయడం పూర్తయిందని వెల్లడించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం సీరియల్ విధానంలోనే ధాన్యం కొనుగోలు జరుగుతోంది. ధాన్యం రవాణా, మిల్లులకు కేటాయింపు, అన్‌లోడింగ్ తదితర ప్రక్రియలు పరిస్థితులకు అనుగుణంగా సమన్వయం చేస్తూ నిర్వహించ బడుతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒకేసారి అధికంగా ధాన్యం రావడం వల్ల తాత్కాలికంగా ఆలస్యం జరిగిన సందర్భాలు ఉన్నప్పటికీ, వాటిని వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా సంబంధిత సివిల్ సప్లైస్ అధికారులు, తహసీల్దార్లు మరియు ఇతర శాఖల అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు చెల్లింపులు కూడా నిరంతరంగా జరుగుతున్నాయి. కావున రైతులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది. రైతులు ధాన్యం కొనుగోలు ఆలస్యం పట్ల ఎటువంటి ఆందోళనకు గురికాకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది. ఈ మేరకు సంబంధిత అధికారులకు వేగవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించడమైనది మరియు ఇటువంటి పరిస్థితిలలో రైతులకు ధైర్యం చెప్తూ, తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

# పనులు నాణ్యతగా చేపట్టాలి మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస



మక్తల్ మే 21 (సామాజిక తెలంగాణ)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గుర్లపల్లి రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించి డ్రైనేజీ పనులు నాణ్యత పాటించాలని కోరారు వర్క్ ఇన్స్పెక్టర్ సత్యం గౌడ్ ను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు వార్డు కౌన్సిలర్ శ్రీ విద్య నీల గౌడ్ కౌన్సిలర్ వెంకటేష్ అమరేందర్ రెడ్డి వార్డుకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు ఆ తదుపరి ఐబి వాటర్ ట్యాంక్ దగ్గర నీటి చోరీ జరుగుతుందన్న వార్తలు రావడంతో ట్యాంకు దగ్గరికి వెళ్లి ఓవర్ ఫ్లో అవుతున్న నీటిని 7 8 9 వార్డుల పైప్ లైన్లకు కనెక్ట్ చేసి సప్లై చేయాలని చైర్పర్సన్ వాకిటి మానస గారు మున్సిపల్ సిబ్బందిని కోరారు ఇకనుంచి నీటి వృధా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ సిబ్బందిని మానస హెచ్చరించారు త్రాగునీరు లేక జనాలు అల్లాడుతుంటే మున్సిపల్ సిబ్బంది ఇలా వృధా చేయడం సమంజసం కాదని తెలిపారు ఎవరైనా టాంకర్ల ద్వారా నీళ్లను తీసుకెళ్తే వారికి ఫైన్ ల తో పాటు ట్యాంకర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు అందుకు సహకరించిన అధికారుల మీద మున్సిపల్ సిబ్బంది మీద కూడా చర్యలు ఉంటాయని అన్నారు అనంతరం చైర్ పర్సన్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అక్యుప్రెషర్ వైద్యాన్ని ప్రారంభించి మక్తల్ ప్రజలకు



పరిచయం చేశారు ఆరోగ్యంగా ఉంటే అన్నీ ఉన్నట్లే అని ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అందుకు అక్కు ప్రెషర్ ట్రీట్మెంట్ చాలా ఉపయోగపడుతుందని ఈ ఉచిత వైద్యాన్ని అందిస్తున్న వాసవి క్లబ్ కి ఆర్యవైశ్య సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తూ మక్తల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తన ప్రసంగంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్ట సురేష్ కుమార్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యున్నత ఆశయాలే ఆయన ఆయుధాలు

**- సర్పంచ్ గొర్ల ప్రభాకర్..**
**-పూలమాలలతో నివాళులర్పించిన సర్పంచ్,బిఆర్ఎస్ నాయకులు..**
**-నేడుఅన్నారుగూడెంలో ఘనంగా జరిగిన దొడ్డ నారాయణ వర్ధంతి...**





తల్లాడ మే 21,సామాజిక తెలంగాణ న్యూస్... తన సుదీర్ఘ కాలమంతా ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు,గ్రామ అభ్యున్నతే తన జీవిత ఆశయంగా భావించి నిరంతరం పేదల పక్షాన పోరాడిన కమ్యూనిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డ నారాయణ అని సర్పంచ్ గొర్ల ప్రభాకర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు .అన్నారుగూడెం గ్రామ ప్రధాన సెంటర్లో అమరజీవి దొడ్డ నారాయణ 41 వ వర్ధంతి వేడుకలు బుధవారం ఉదయం బి.ఆర్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొర్ల ప్రభాకర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ దొడ్డ నారాయణ కుటుంబం గ్రామానికి,గ్రామ ప్రజల అభ్యున్నతికి ఒక జవానుల పనిచేశారని అన్నారు.సంపూర్ణ గ్రామాభివృద్ధె ధ్యేయంగా తన సుదీర్ఘకాలానంత ప్రజా జీవితానికి అంకితం చేసిన మహనీయుడని ఆ మహనీయుని ఆశయ సాధనలోనే ఆయన తనయుడు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అడుగులు వేస్తూ, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ గ్రామ శ్రేయస్సులో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు .తొలుత సర్పంచ్ ప్రభాకర్ దొడ్డ నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మరి కొంతమంది ముఖ్యులు నారాయణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్ల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య, నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, నున్నా వెంకటేశ్వర్లు, పేరసాని నరసింహారావు,మాజీ వార్డ్ మెంబర్ సైదా, తాళ్లూరి బుల్లి రాములు ,ముచ్చింతల నరసింహారావు, సుంకర రాజారావు, గోన వేలాద్రి,సుంకర శ్రీనివాసరావు ,షేక్ జానీ ,ఇస్నపల్లి శ్రీనివాసరావు, అమర్లపూడి భవాని,గొర్ల యేసురత్నం ,ఇస్నపల్లి నరసింహారావు ,ఎలగందుల సురేష్, ఇస్నపల్లి చిన్నకృష్ణ, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి రవాణా

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై అజ్మీర రమేష్**



సామాజిక తెలంగాణ కొండమల్లేపల్లి మండలం 21

కొండపల్లి మండలం చింతగుంట గ్రామం నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్ర మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను పట్టుబడి చేసి కేసు నమోదు చేయడమైనది మొదటి టిప్పర్ డ్రైవరు కళ్ళు భూపాల్ రెడ్డి మరియు టిప్పర్ ఓనర్ అయిన వెంకన్న గౌడ్ డ్రైవర్ అయిన పురం వంశీ మరియు దాని ఓనర్ అయిన జానపాటి రామకృష్ణ ఎలాంటి అనుమతులు లేకుండా చింతకుంట్ల గ్రామ శివారులోని బొంత వెంకన్న తండ్రి ముత్తయ్య వ్యవసాయ భూమిలో టిప్పర్లలో ఎర్రమట్టిని లోడ్ చేసుకొని కొండమల్లేపల్లిలో అమ్మడానికి వస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయడం జరిగింది కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలియజేశారు

## పంటపొలాలకు రోడ్డు కోసం నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన నల్లంపల్లి రైతులు




సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 21

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలోని రైతులు రాయికోడ్ మండలం నల్లంపల్లి రైతులు తాసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్ గారికి పంట పొలాలకు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు పంట పొలాలకు వెళ్ళడానికి రైతులకు మందు విత్తనాలు ఎరువులు పంటను ఇంటికి తెచ్చుకోడానికి ఇబ్బంది అయితుందని వారు నాయబ్ తహసీల్దార్ గారికి విన్నవించటం జరిగింది రైతులకు వెంటనే సర్వేయర్ ద్వారా కొలత చేపించి తప్పకుంట రోడ్డు అయ్యేలా చర్యలు తీసుకుంటాను అని నాయబ్ తహసీల్దార్ హామీ ఇచ్చారు వారు హామీ ఇవ్వటం తో రైతులు హర్షం వ్యక్తం చేసారు ఈయొక్క వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు పాల్గొన్నారు

# నేషనల్ హైవే 167 పై నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపు ప్రమాదాల బారిన ప్రజల ప్రాణాలు - అధికారుల నిర్లక్ష్యంపై ధ్వజం





మక్తల్ మే 21 (సామాజిక తెలంగాణ) రాయచూర్ నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి 167 ( ఎన్ హెచ్ 167) పై మఖ్తల్ మండల పరిధిలో బహిరంగంగా జరుగుతున్న మట్టి తరలింపు వాహనదారుల పాలిట మృత్యుపాశంగా మారుతోందని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఇటుక బట్టీల వ్యాపార లాభాల కోసం అమాయక ప్రజల ప్రాణాలను బలిపెడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానాంశాలను లేవనెత్తారు మృత్యు గొయ్యిలుగా మారిన హైవే రోడ్లు మఖ్తల్ మండల పరిధిలోని బొందల్ కుంట స్టేజ్ దాటిన తర్వాత జక్లేర్ గుడిగండ్ల మధ్య ఇటుక బట్టీల కోసం భారీ లారీలు టిప్పర్లతో ఉండుమట్టిని విచ్చలవిడిగా తరలిస్తున్నారు ఈ జాతీయ రహదారిపై వాహనాలు కనీసం 100 కి మీ కంటే ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంటాయి మట్టి లోడ్లతో ఉన్న వాహనాలు అకస్మాత్తుగా ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా హైవే పైకి ఎక్కడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు పొంచి ఉన్నాయి దుమ్ము ధూళితో అంధకారం మట్టి తరలించే క్రమంలో రోడ్డుపై విపరీతంగా దుమ్ము లేస్తూ గాలిలో కలిసిపోతోంది దీనివల్ల వెనుక వచ్చే ద్విచక్ర నాలుగు చక్రాల వాహనదారులకు ముందు వెళ్లే వాహనాలు కనిపించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఏ క్షణంలో ఏ వాహనం దేన్ని ఢీకొడుతుందో తెలియని భయానక వాతావరణం నెలకొంది ప్రాణాలు పోతున్నా చలించని అధికారులు గత వారం క్రితమే ఇదే హైవేపై మఖ్తల్ మండలం గొల్లపల్లి స్టేజ్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒక నిరుపేద ప్రాణం గాల్లో కలిసిపోయింది ఇంత జరుగుతున్నా మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు నిబంధనల ఉల్లంఘన జక్లేర్ నుండి గుడిగండ్ల మధ్య ఇటుక బట్టీ నిర్వాహకులకు అస్సలు బాధ్యత లేదు మట్టి తరలిస్తున్న ప్రాంతాల్లో కానీ హైవే పైకి వచ్చే చోట కానీ ఎలాంటి రక్షణ సిబ్బందిని గానీ కనీసం హెచ్చరిక బోర్డులను గానీ ఏర్పాటు చేయలేదు అసలు ఈ మట్టి తరలింపునకు ప్రభుత్వ అధికారులు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు లేక అక్రమంగా తరలిస్తున్నా కళ్లు మూసుకున్నారా అని ప్రశ్నించారు ప్రజల ప్రాణాలకు జవాబ్దారీ ఎవరు మా డిమాండ్లు 1 తక్షణ తనిఖీలు ఒ చర్యలు జక్లేర్ గుడిగండ్ల మధ్య జరుగుతున్న మట్టి రవాణాపై మైనింగ్ మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే విచారణ జరిపి అనుమతులు లేని అక్రమ రవాణాను నిలిపివేయాలి 2 రక్షణ చర్యల అమలు ఒకవేళ అనుమతులు ఉంటే మట్టి వాహనాలకు ఖచ్చితంగా తార్పాలిన్ కట్టాలి హైవే ఎక్కే జంక్షన్ల వద్ద ఇటుక బట్టీ నిర్వాహకుల ఖర్చులతో సిగ్నల్ బోర్డులు ట్రాఫిక్ నియంత్రించే సిబ్బందిని ఉంచాలి 3 డైల్ 100 పోలీస్ పెట్రోలింగ్ ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ జక్లేర్ - గుడిగండ్ల - బొందల్ కుంట స్టేజ్ పరిధిలో పోలీసుల డైల్ 100 వాహనం నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రక్షణ చర్యలను పర్యవేక్షించాలి 4 క్రిమినల్ కేసులు నిబంధనలు ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇటుక బట్టీ నిర్వాహకులపై మరియు కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు స్థానిక అధికారులు స్పందించి తక్షణమే ఈ మట్టి రవాణాను క్రమబద్ధీకరించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని లేనిపక్షంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రజలను బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున హైవే దిగ్బంధం మరియు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ హెచ్చరించారు

## పెద్దమారూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు

**- ఓఆర్ఎస్, అల్పాహారం పంపిణీ**
**-గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య**
**- గ్రామ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య పరిశీలించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, కే. లక్ష్మయ్య, కల్వకోలు ఉషెనయ్య, గడ్డం నరహరి, సురేందర్ నాయుడు, మూలే రామకృష్ణ, సురేష్, గడ్డం నరసింహ, మద్దిలేటి శివ, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణరావు, బత్తుల వెంకటరాముడు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వర్ధంతి రోజున కాంగ్రెస్ సేవలు

**-షాద్ నగర్ ఆసుపత్రిలో రోగులకు సేవలందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



షాద్ నగర్ (సామాజిక తెలంగాణ ప్రతినిధి)మే 21: రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో షాద్ నగర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నలమోనీ శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల. కార్యకర్తలు విస్తృతంగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపాలిటీ చైర్మన్ అగునూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ తదితరులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సేవకులుగా ఎంతో కీర్తి పొందిన నెహ్రూ కుటుంబంలో రాజీవ్ గాంధీని ప్రత్యేక ముద్ర అని, అలాంటి సేవ భావం కలిగిన వ్యక్తి కోసమే ఈ సేవలో చేపడుతున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అన్న వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమొని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ ,జెపి జయప్రకాష్, డాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో బాల కార్మికులకు ఆహారం వితరణ

**-రోటరీ సెక్రటరీ ఖాందేశ్ సత్యం అభినందించిన అధికారులు**



(సామాజిక తెలంగాణ ఆర్మూర్ ప్రతినిధి మే 21)
ఈ రోజు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారు బాలుర హై స్కూల్ ఆర్మూర్ నందు ఆర్మూర్ జడ్జి శ్రీదేవి మేడం, సబ్ కలెక్టర్ అభినవ్, ఎమ్మార్వో సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు లేబర్ ఆఫీసర్ గారి సమక్షంలో ఇటుక బట్టలలో పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించిన కార్యక్రమంలో మేము సైతం అంటూ రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో 40 మంది బాల కార్మికులకు ఆహార పొట్లాలు, పండ్లు మరియు వాటర్ బాటిల్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ సెక్రటరీ ఖాందేశ్ సత్యం, పుష్కర్ రావు, రాస ఆనంద్, తులసి పట్వరి, ఆత్రేయ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



సామాజిక తెలంగాణ దోమ మండలం మే21
దోమ మండల కేంద్రంలో పరిగి శాసన సభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంత కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించిన

**-దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ**



సామాజిక తెలంగాణ దోమ మండలం మే21
దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ అధ్యక్షతనలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, పేర్ల తొలగింపు వంటి అంశాలపై చర్చించారు. అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం సహకరించాలని సూచించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా జరిగిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

**- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఈసీ మెంబర్ కేతేపల్లి**



తల్లాడ మే 21, సామాజిక తెలంగాణ న్యూస్
భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేతేపల్లి భాస్కర్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ అనేక సేవలందించారని గుర్తు చేశారు. ప్రధానిగా ఎన్నో నూతన సంస్కరణలు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేశారని తెలిపారు.ఆ మహానుభావుడిని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు జిల్లా నాయకులు ఉన్నారు .

# వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**-ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు**

**-సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి.**



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మే 21
ఆరుగాలం చెమటోడ్చి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు మండే ఎండలో అరిగోస పడుతున్నారు. చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచినా, అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల మాయాజాలం వల్ల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలో మొత్తం 21 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 5, ఐకేపీ మహిళా సంఘాల (ఐకేపీ) ఆధ్వర్యంలో 12, స్వచ్ఛంద సంస్థ (పీపిసి) ఆధ్వర్యంలో మరో 4 కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే కేంద్రాలు కాగితాలకే పరిమితమయ్యాయే తప్ప, ధాన్యం కొనుగోళ్లు మాత్రం వేగవంతం కావడం లేదు. ఇప్పటివరకు కనీసం 25 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోంది .

**మిల్లర్ల 'దోపిడీ'.. అధికారుల 'వత్తాసు' .**

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పక్కనబెట్టి, మ్యాశ్చూర్ (తేమ శాతం) కరెక్ట్‌గా ఉన్నప్పటికీ క్వింటాలుకు 5 కిలోల పైగా అదనంగా తూకం వేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. దీనికి తోడు ఎండ వేడిమికి లారీల్లోనే రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండటం వల్ల బరువు తగ్గుతోందని, ఆ భారాన్ని కూడా రైతులపైనే వేస్తూ 'తరుగు, తాలు' పేరుతో మరింత దోపిడీకి తెరలేపారు. సివిల్ సప్లై అధికారులు మాత్రం క్షేత్రస్థాయికి వచ్చి రైతుల బాధలను ఆలకించాల్సింది పోయి, మిల్లర్లకే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .రవాణా బంద్.. హమాలీల కొరతతో ముప్పేట తిప్పలు .



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని వాహనాలు లేవు. ఒకవేళ లారీలు మిల్లుల వద్దకు వెళ్లినా అక్కడ అన్‌లోడ్ చేయడానికి హమాలీలు రావడం లేదు. మిల్లర్లు ఇచ్చే హమాలీ కూలీ చాలడం లేదని వారు నిరసన తెలుపుతుండటంతో, దిక్కుతోచని స్థితిలో రైతులు తమ సొంత డబ్బులను అదనంగా చెల్లించి హమాలీలతో అన్‌లోడ్ చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ధాన్యం మిల్లుల వద్ద వెంట వెంటనే అన్లోడ్ కాకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లోడ్ చేసుకోవడానికి లారీలు రావడం లేదు. దీంతో కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలు రెండు రోజులకు మూడు రోజులకు ఒక్కసారి లోడ్ చేయాల్సిన పరిస్థితి ఉంటే తమకు కూలి గిట్టుబాటు కావడం లేదని, ఆలా అయితే తాము పనిచేయలేమని, తాము వేరే పనులకు వెళ్లిపోతామని హమాలీలు చెప్తున్నారు.

**సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు వత్తాసు :**

సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, లోడింగ్, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్, హమాలీల సమస్యలను, అదనంగా ధాన్యం తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న విషయాలను సివిల్ సప్లై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోకుండా, మిల్లర్ల కే వత్తాసు పలుకుతున్నారని, దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. లేదంటే వర్షం కురిస్తే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం నీటి పాలవుతుందని, రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని దామోదర్ రెడ్డి తెలిపారు. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోతే రైతులతో కలిసి, ధాన్యం బస్తాలతో జాతీయ రహదారిని స్తంభింప చేస్తామని చింతల దామోదర్ రెడ్డి హెచ్చరించారు.

# ఏన్కూర్ లో అక్రమ కేసులు బనాయిస్తున్న ఎస్సై పై చర్యలు తీసుకోవాలని అవినీతిని ఎండగట్టాలని (ఎం హెచ్డి) నరేష్

**- ఏన్కూర్ పోలీసు స్టేషన్ సెట్టిల్ మెంట్ అడ్డగా మారిందని, ఈ పోలీసు స్టేషన్ పై ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని ఖమ్మం జిల్లా**






సామాజిక తెలంగాణ,
(యం హెచ్ డి) ఉమ్మడి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు జె నరేష్ పోలీసు ఉన్నత అధికారులను కోరారు .ఏనుకూరు మండలంలో పిఎస్ లోని (ఎస్ హెచ్ ఓ) విధి నిర్వహణలో లోపాలు సివిల్ కేసులలో జోక్యం చేసుకోని ప్రజలను బెదిరిస్తూ ఫార్మాలిటీస్ డిమాండ్ చేయడం తీసుకోవడం ఏనుకూరు మండల ప్రజలు చర్చించు కుంటున్నారూ అమాయక ప్రజలపై అక్రమ కేసులు బనాయించడం ఫోటోలు కొట్టడం బండ్లు తీసుకుని ఎస్ ఐ ఇద్దరు కానిస్టేబుల్ లు అయినా శంకరు. దేవేందర్ పట్టుకున్న టూవీలర్లను వెహికల్స్ లో స్టేషన్లో పెట్టడం ఫార్మాలిటీస్ తీసుకొని వదిలేయటం డిసెంబర్31 ఫస్ట్ రోజు రాత్రి కొందరి బండ్లు పట్టుకొని ఫార్మాలిటీస్ పుచ్చుకొని వదిలేస్తున్నారు బాధితులైన ప్రజలు తెలియజేశారు గొర్రెల కేసులో లక్షల్లో లంచం తీసుకున్నట్టు ఏనుకూరు మండల ప్రజలు ఆరోపణలు చూస్తున్నారు వసంతరావు జె పి న్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సాక్షాలు చెప్పించిన కూడా ఆ కేసులో ఫార్మాలిటీస్ తీసుకొని పక్కన పెట్టారు. ఎస్సై చేస్తున్న అన్యాయాలు అక్రమాలు కొన్ని పేపర్ కథనాలులో కూడా వచ్చాయి ఎస్ బి మరియు ఇంటిలిజెన్స్ ఎంక్వయిరీ చేయించండి. ఏ కేసు వచ్చిన ముందు తన భర్తతో మాట్లాడితే సెటిల్మెంట్ అయిపోయినట్టే ఇంటి దగ్గర ఎక్కువ సమయం గడపడం బాధితులను పిలుచుకోవడం సెటిల్మెంట్లు మాట్లాడడం తన భర్త సెల్ ఫోన్ ఫోన్పే లో భారీ ట్రాన్సక్షన్లు మండల ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి బాధితులకు న్యాయం జరగడం లేదు బాధితులుగా ఉంటున్న బాధితులపైనే కేసులు పెట్టి ఆపోజిట్ కేసులో ఉన్న వాళ్ళతో ఫార్మాలిటీస్ మాట్లాడుకోవడం ఇలా జరుగుతున్నాయి అంటే సారు నాకు అన్యాయం జరిగింది అని కేసు పెట్టడానికి వెళితే ఆపోజిట్ వారి తో ఫార్మాలిటీస్ మాట్లాడుకుని వీడి మీద కేసు పెడతారూ. ఏనుకూరు మండలం కేసుపల్లిలో కరెంట్ కేసులో అడవి పందుల కోసం







వెళ్లి కరెంటు వేస్తే ఒక వ్యక్తి మృతి చెందాడు కేసులు కరెక్ట్ గా దర్యాప్తు చేయలేదు ఫార్మాలిటీస్ ద్వారా పక్కదో పట్టించారు యువకుడు ఉరి వేసుకునే ఆత్మహత్య కేసులో సరిగా దర్యాప్తు చేయకుండా మాట్లాడుకుని వదిలేశారు ఏనుకూరు మండలం జన్నారం గ్రామంలో ఇటీవల అయినా ఎస్సీ ఎస్టీ కేసు పెట్టినా రాంబాబు ని తరచూ పోలీసు స్టేషన్ కి రావాలని ఒత్తిడి చేస్తుంది. కేసు అయినా వారితో సెటిల్మెంట్ చేసుకుని కేసు నీ నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. కనీసం వారిని పోలీసు స్టేషన్ కి పిలవడం లేదు.వాళ్ళ తరుపున దొంగతనంగా మట్టి తీసుకెళ్లే మట్టి మాఫియా కుబేరుడు, మెడికల్ ఫీల్డ్ లో ఉన్న దానికి ఎక్కడ వస్తుందా అంటూ ఎదురుచూసే బురిడీ వ్యక్తి ద్వారా వారికి భరోసా ఇచ్చి భా దితున్ని బెదిరిస్తుంది. తనకు అన్యాయం జరిగింది అని వసంతరావు హెచ్.పీ గ్యాస్ కేసులో దొంగతనం చేసిన వారి పై చర్యలు తీసుకొని గ్యాస్ బండలు రికవరీ చేయాలి చేయలేదు ఆ కేసు మాట్లాడటానికి వచ్చిన లీడర్స్ అయిన కొందరిపై అక్రమ కేసులు బనయించారు ఏన్కూర్ ఎస్సై కు సివిల్ కేసులపై అవగాహన లేక ఏజెన్సీ లో నాన్ ట్రైబ్ కి ఏమి హక్కులు ఉన్నాయి అంటూ,కనీసం ఆ చట్టాలపైన ఆవగాహన లేదు.కోర్టు ఆర్డర్స్ నీ ఫాలో కావడం లేదు.పోజిషన్ లో ఉన్న వాళ్ళకి హక్కులు లేవని వాళ్ళని బెదరిస్తుంది.సివిల్ కేసులు నేను చేయనంటూనే చోటా నాయకులకు , ర్లఒడ్డు గజినీ నాయకుడు చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తుంది. మండల ప్రజలు ఆమె పని తిరుపైనా విసుగు చెందుతున్నారు. ఇప్పటివరకు ఏన్కూర్ ఎస్సై సంధ్య కట్టిన కేసులలో అన్నిటిపై ఎస్ బి మరియు ఇంటిలిజెన్సీ ఇంక్విరి వేసి బాధితులకు జరిగిన అన్యాయాలపై బాధితులకు చట్టపరమైన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారూ ఎస్ఐపై ఇద్దరు కానిస్టేబుల్స్ పై ఎంక్వయిరీ వెయ్యండి అన్యాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్న ప్రజలు

# లాఠీ పక్కన పెట్టి అకు పట్టిన ఎస్సై

**-శాలిగౌరారంలో మంటలుఆర్పిన వైనం**




**శాలిగౌరారం, మే 21,(సామాజిక తెలంగాణ):-** రైతులెవ్వరు వరి కొయ్యలను నిప్పు పెట్టొద్దని,వరి కొయ్యలను ను తలపెట్టడంతో అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని దానితో ప్రాణ ఆస్తి నష్టాలు భారీ స్థాయిలో జరుగుతాయని శాలిగౌరారం ఎస్ ఐ డి.సైదులు అన్నారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో వ్యవసాయ పొలాల్లో రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టారు.దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పోలీస్ స్టేషన్ వైపు దూసుకు రావడాన్ని గమనించిన ఎస్ఐ సైదులు వెంటనే అప్రమత్తమయ్యారు. తన సిబ్బంది స్థానిక రైతులతో కలిసి ఘటనా స్థలికి చేరుకొని చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఎస్ ఐ సైదులు సమయస్ఫూర్తితో పోలీస్ స్టేషన్ తో పాటు సమీపంలోని రైతుల గడ్డివాములు పక్కనే ఉన్న వ్యవసాయ మార్కెట్ కు మంటలు వ్యాపించకుండా పెద్ద ప్రమాదాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవికాలంలో రైతులు వరి పొలాల్లో నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగి భారీ స్థాయిలో ప్రాణ ఆస్తి నష్టాలకు దారితీసే అవకాశం ఉందని,రైతులందరూ వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు.వేగంగా దూసుకొస్తున్న మంటలను ముందుగానే గమనించిన ఎస్ఐ తన సమయస్ఫూర్తితో భారీ అగ్నిప్రమాదాన్ని నివారించడంతో స్థానిక ప్రజలు ఎస్ ఐ కి ధన్యవాదములు తెలిపారు .

# ఘనంగాదివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు బండి రమేష్

**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.** రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కూకట్పల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్షిప్ సర్కిల్లోను బాలనగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రమేష్ గారు స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలో ముందుగా సంస్కరణల రంగంలో, ఐటి సెక్టార్లో విప్లవాత్మక మార్పులు చేపట్టింది రాజీవ్ గాంధీ అని అన్నారు. నాడు ఆయన చేపట్టిన సంస్కరణల కారణంగానే దేశం



అభివృద్ధి పథంలో దూసుకుపోయింది అన్నారు .పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పాలన కొనసాగేదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ ఏర్పడుతుందన్నారు. ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని రమేష్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, అంబఱ నాయకులు, మైనారిటీ నాయకులు, ఒఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాలలో పిల్లల తల్లితండ్రులతో సమావేశం





**(కరీంనగర్ జిల్లా/తిమ్మాపూర్ మండలం సామాజిక తెలంగాణ పత్రిక)మే-21** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అల్పాహారం,పాలు,రాగి జావా, 2026-2027 విద్యా సంవత్సరంలో ఇవ్వడానికి తగిన బడ్జెట్ కేటాయించడం జరిగింది.అదే విధంగా పాఠశాలలో పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత దుస్తులు,షూస్,టై, బెల్టులు,ఇవన్నీ కూడా విద్యార్థులకు సమకూరుస్తామని తెలియజేయడం జరిగింది.3సంవత్సరాల వయసు ఉన్న పిల్లల అందరిని పాఠశాలలో నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున పిల్లల తల్లితండ్రులు అందరూ ఇట్టి అవకాశాలను,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోగలరని ప్రధానోపాధ్యాయులు రవీందర్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ఎంపీఓ శ్రీపతి బాపు రావు.**





**సామాజిక తెలంగాణ (ప్రతినిధి)మే 21:** జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు గురువారం మొబైల్ యాప్ తనిఖీల్లో భాగంగా మండలంలోని నర్వ, వెంకట్రావుపల్లి ఇరు గ్రామ పంచాయతీల్లో .పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ రికార్డులను పరిశీలించి, పలు అంశాలపై ఆరా తీశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, మంజూరైన ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకుని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి నెల 1, 11, 21 తేదీలలో వాటర్ ట్యాంకులను తప్పనిసరిగా శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను సందర్శించి, నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తో పాటు నర్వ సర్పంచ్ ఆగిడి స్రవంతి, వెంకట్రావుపల్లి సర్పంచ్ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి, తిరుమల, ఇరు గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు .

## రామగిరిలో బడిబాట కార్యక్రమశీ

**-సర్కార్ బడే మన గుడి**

**-ఎంఈఓ సైదులు పిలుపు**




**శాలిగౌరారం, మే 21 (సామాజిక తెలంగాణ):-** మండల పరిధిలోని రామగిరి గ్రామపంచాయతీ లో 2026-2027 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా రామగిరి గ్రామ పంచాయతీలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రామగిరి ప్రాథమిక పాఠశాల పున ప్రారంభానికి గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, తల్లిదండ్రులు సహకరించాలని మండల విద్యాశాఖాధికారి మందుల సైదులు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం హెచ్ఎం కోట మల్లయ్య, గ్రామ సర్పంచ్ చాడ చంద్రకళ హతీష్ రెడ్డి, వార్డు మెంబర్లు నిమ్మల నర్సింహ్మా, నిమ్మల వెంకటయ్య, నంద్యాల సునిత ప్రకాశ్, శీలం శారద శంకర్, గ్రామ కార్యదర్శి గోపగాని పలమేష్, ఉపాధ్యాయులు ఎస్.కె ఫజల్ పాషా, ముషం సుభాష్, సీఆర్పీ యం. కృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు పోలీస్ కేసు ఆధారంగా, కార్మిక శాఖ నుంచి అందే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.**

**-పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**

**-షాద్ నగర్ ఆర్డీవో కి వినతి పత్రం అందజేత**



**షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ ప్రతినిధి)మే 21:** గత ఆరు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో అత్యంత ప్రమాదమైన, ముఖ్యమైన సెంట్రింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని, వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యాన్ని 10 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కార్మిక శాఖ ఇచ్చే గుర్తింపు కార్డు తో సంబంధం లేకుండా పోలీస్ కేసు ఆధారంగా నష్ట పరిహారం చెల్లించాలని, ఇంకా వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికుల పక్షాన సహాయించాలని షాద్ నగర్ ఆర్డీవో ను కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నడికూడ ఆంజనేయులు, కోశాధికారి టేకులపల్లి నర్సింలు, నాయకులు రమేష్ నాయక్, భాస్కర్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## సాహిత్యంతోనే సమాజంలో మార్పు

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్..**



**పాపన్న పేట,(మెదక్) సామాజిక తెలంగాణ, మే:21** సాహిత్యం తోనే సమాజంలో మార్పు వస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా యువజన ,క్రీడ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..సమాజ అభ్యున్నతికి సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. సాహిత్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని, కవి సమ్మేళనం ద్వారా సాహిత్యం కేవలం వినోదానికి మాత్రమే కాకుండా, సమాజంలో మంచి మార్పును తీసుకురాగల శక్తిగా నిలుస్తుందనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.యువ కవులకు ప్రోత్సాహం అందించడంతో పాటు, తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని కొత్త తరానికి పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రత్యేకత అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ప్రముఖ కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని తమ కవిత్వం ద్వారా సామాజిక సమస్యలు, మానవ విలువలు, యువత బాధ్యత, మహిళా సాధికారత, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డివైస్ఓ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి,కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు .

# జెండా పండుగ సత్తా చాటాలి

**- తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జ్ డా. చంద్రమోహన్ గౌడ్.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21, (సామాజిక తెలంగాణ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరగనున్న జెండా పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, తెలంగాణ రక్షణ సేన సత్తాను ప్రతి గడప గడపకు చాటాలని సేన నూతన జిల్లా ఇంచార్జ్ డా. ఉదరీ చంద్రమోహన్ గౌడ్ సేన శ్రేణులకు స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జ్ గా నియమితులైన ఆయనను నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన చెన్నూరు నియోజకవర్గ సారథిగా బాధ్యతలు స్వీకరించిన వడ్లకొండ రాజేష్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉదరీ చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ జెండా పండుగను అంగరంగ వైభవంగా కాకుండా ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టేలా నిర్వహించాలని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో సేన జెండా రెపరెపలాడాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు కుమ్ములాటలు వీడి కలిసికట్టుగా నిలబడాలని, లేకుంటే సేన బలోపేతం కలగానే మిగిలిపోతుందని గట్టిగా చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేసి, ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సేన ఆదేశం అంటే శిరసావహించాలని, జెండా పండుగను చరిత్ర తిరగరాసే విధంగా నిర్వహించి తెలంగాణ రక్షణ సేన పౌరుషాన్ని చాటాలని సింహగర్జన చేశారు. ఈ సమావేశంలో సేన నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వి. రాములు.**






మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21, (సామాజిక తెలంగాణ),: జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేసి గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియను త్వరితగతిన, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. గురువారం జైపూర్ మండలం ఇందారంలోని వరలక్ష్మి, జయలక్ష్మి రైస్ మిల్లులు, సుముఖ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి తదితరులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, ఇతర మౌలిక వసతులు కల్పించామని స్పష్టం చేశారు. రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు నిరాటంకంగా తరలిస్తున్నామని తెలిపారు. అయితే తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను వెంటనే పెంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు, దిగుమతి, రవాణా ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కంపెనీ డబ్బులు కొట్టాడు షేర్ మార్కెట్లో పెట్టాడు

**-ఎక్కువ డిగ్రీలు సాధించిన... మోసాలవైపు హనుమాన్ల లక్ష్మణ్..**
**- పరిశ్రమ పరిశీలనలో తేలిన నిజం..**
**- రూ.7 కోట్ల 90 లక్షల 27,915 మోసం..**
**- నిందితుడి వివరాలు వెల్లడించిన డిసిపి శిరీష**
**-కంపెనీ నుంచి బయటకు పంపాల్సిన డబ్బులను తెలివిగా తన ఖాతాలో జమ చేసుకున్నాడు.**
**- కోట్ల రూపాయలు సంపాదించి షేర్ మార్కెట్ కు తరలించాడు.**
**-అక్కడ కూడా నష్టపోయాడు..**
**-చివరికి పోలీసుల చేతికి చిక్కి కటకటాల వెనక్కి వెళ్ళాడు.**
**-పలు డిగ్రీలు చేసి చదువుకున్న ఓ తెలివైన మూర్ఖుడు**




షాద్ నగర్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 21 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల పరిధిలోని ఆర్.ఎం. కన్వర్టర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో వెలుగు చూసింది. షాద్ నగర్ డిసిపి శిరీష గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు. ఆమె అందించిన వివరాల ప్రకారం గత ఆరు నెలల కాలంగా పరిశ్రమలోని అకౌంట్ సెక్షన్ లో పనిచేసే హనుమాన్ వెండర్లకు పంపించాల్సిన డబ్బులు వారికి పంపకుండా వారి పేరుతోనే పంపుతున్నట్లుగా రికార్డులు నమోదు చేసి తన అకౌంట్ కి తరలించుకుంటున్నాడు. అలా ఇప్పటికీ రూ.7.90 కోట్ల పై చిలుకు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇటీవల తమకు అందిన ఫిర్యాదు మేరకు డైరెక్టర్ రికార్డులను పరిశీలించగా ఏదో మోసం జరిగినట్లుగా అర్థమైంది. దీనితో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ శిరీష, ఏసిపి లక్ష్మీనారాయణ నేతృత్వంలో రంగంలోకి దిగిన ఎస్ హెచ్ఓ సిఐ నరసయ్య పరిశీలించగా జరిగిన మోసం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో అతని అకౌంట్ నుంచి రూ. 1 కోటి 47 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఇక అతని వద్ద నుంచి వ్యక్తిగతంగా రెండు లక్షల అరవై వేలు నగదు రూపంలో స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రెండు స్మార్ట్ ఫోన్లు కూడా పోలీసుల స్వాధీనం అయ్యాయి. మిగతా డబ్బులు అతడు షేర్ మార్కెట్లో ఖర్చుపెట్టి నష్టపోయినట్లు నిందితుడు పోలీసులకు వివరించాడు. ఇలాంటి మోసాలు ఇతని కొత్త కాదు. పోలీసుల విచారణలో అతడు గతంలో జూబ్లీహిల్స్, చందానగర్లలో పనిచేసే చోట కూడా ఇలాంటి మోసానికి పాల్పడినట్లు డిసిపి శిరీష వివరించారు. అడ్డంగా దొరికిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు డిసిపి శిరీష తెలిపారు. మీడియా సమావేశంలో కూతురు సీఐ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధి గాథ - ప్రజల జీవితాలను మార్చిన సేవా యాత్ర

జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 21 :

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోయిన వేళ,ఆ అభివృద్ధి కాంతిని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ చేరవేసిన నాయకత్వం కే. చంద్రశేఖర్ రావు ది. ఆ దిశలో వనపర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెట్టిన ప్రజా నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధినే ధ్యేయంగా తీసుకుని ఆయన చేపట్టిన కార్యక్రమాలు వనపర్తి చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయాయి.



గ్రామీణ అభివృద్ధి -- మారిన వనపర్తి రూపురేఖలు

ఒకప్పుడు మౌలిక వసతుల కొరతతో వెనుకబడిన వనపర్తి, నేడు అభివృద్ధి పథంలో ముందంజలో నిలిచింది. రహదారుల విస్తరణ, చెరువుల పునరుద్ధరణ, తాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి చర్యలు గ్రామీణ జీవన ప్రమాణాలను పెంచాయి. నల్లచెరువు, తాళ్లచెరువు వంటి జలాశయాల అభివృద్ధి వల్ల నీటి నిల్వలు పెరిగి, వ్యవసాయం బలోపేతమైంది.

విద్యా రంగం -- భవిష్యత్తుకు బలమైన పునాది

వనపర్తిలో మెడికల్ కాలేజ్ స్థాపనతో ఈ ప్రాంతం విద్యా రంగంలో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. గ్రామీణ విద్యార్థులు ఇక పెద్ద పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని పొందుతున్నారు. పాఠశాలల ఆధునీకరణ, హాస్టల్ సదుపాయాల విస్తరణతో విద్యార్థుల అభ్యాసం మరింత మెరుగుపడింది.

రైతు సంక్షేమం -- కష్టానికి గౌరవం

వ్యవసాయం వనపర్తి ప్రజల జీవనాధారం. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల అమలు ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించారు. చెరువుల పునరుద్ధరణతో పాటు సాగునీటి ప్రాజెక్టులు రైతులకు వరంగా మారాయి. కష్టానికి తగిన ఫలితం దక్కేలా చర్యలు తీసుకోవడం ద్వారా రైతాంగం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగింది.

మహిళా సంక్షేమం -- కుటుంబాలకు ఆశాకిరణం

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సహాయం అందించారు. ఇది వేలాది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించి, ఆనందాన్ని



పంచింది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే పథకాలు సమాజంలో సమానత్వాన్ని పెంచాయి.

ఆరోగ్య రంగం -- అందరికీ ఆరోగ్యం

ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, వైద్య సదుపాయాల విస్తరణ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు చేరువ కావడం వల్ల అత్యవసర సమయాల్లో ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

మౌలిక వసతులు -- అభివృద్ధికి పునాది

రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల విస్తరణతో వనపర్తి అభివృద్ధి వేగం పెరిగింది. గ్రామాలు పట్టణాల సరసన నిలిచేలా మారాయి. పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై తీసుకున్న చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి.

ప్రజలతో అనుబంధం -- నిజమైన నాయకత్వం

ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని వెంటనే స్పందించే నాయకుడిగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గుర్తింపు పొందారు. ప్రతి వర్గానికి చేరువగా ఉండి,సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేశారు.

సంక్షేమ పథకాల ప్రభావం -- మారిన జీవితాలు

వనపర్తిలో అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల పేదలు, రైతులు, మహిళలు, యువత అందరూ లాభపడ్డారు. ఆర్థిక స్థితి మెరుగుపడి, జీవన ప్రమాణాలు పెరిగాయి. ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు చేరాయి.

ఆదర్శ నియోజకవర్గంగా వనపర్తి

కే. చంద్రశేఖర్ రావు దూరదృష్టి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంకితభావం కలిసివచ్చి వనపర్తిని అభివృద్ధి మార్గంలో నిలబెట్టాయి. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందింది.

సేవే లక్ష్యం, అభివృద్ధే ధ్యేయం వనపర్తి అభివృద్ధి కథ ఒక నాయకుడి కృషి మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం. పేదల పక్షాన నిలిచి, వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయి. “ప్రజల కోసం పని చేసే నాయకత్వమే నిజమైన నాయకత్వం” ఈ నమ్మకానికి జీవం పోసిన ఉదాహరణ వనపర్తి అభివృద్ధి గాథ.

- మేడికొండ బాష (రచయిత)
- 9553208984



# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

వంగూరు, మే 21 సామాజిక తెలంగాణ వంగూరు మండల కేంద్రానికి చెందిన బండపల్లి వెంకటయ్య కుమారుడు ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక



సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, జిల్లా నాయకులు జయ ప్రసాద్ రావు, టౌన్ ప్రెసిడెంట్ గాఫుర్, మండల నాయకులు నరేందర్ గౌడ్, సైదులు, కృష్ణ, జనార్ధన్, నందు, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com